నేటిధాత్రి®
TELUGU DAILY
వసంతాల అక్షరోద్యమం

wednesday 01-05-2024 Pages :12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 28 Rs 6.00




# Corruption Network In Medical Department Episode-3



# Legal Notice To 'Netidhatri' With Possession And Entangled In Problems






- Some officials are depriving the health department
- They never care about the orders issued by the Government
- Now they indifferent toward the deputation cancellation orders
- In the name of cast, they have been fixed to their chairs
- They are expressing anger against media writing which is against them.
- Medical officer behavior is like 'A guilty conscience needs no accuser'
- 'Netidhatri' said only one 'official' but the Chief Officer responded with a shudder
- She continued by halting the deputation
- Does she have MLA support behind her?
- The director of health said that he had no time for inquiry.
- He wants some more time for inquiry.
- If a government official wants to send a legal notice to the media it requires permission from his higher official.
- Does the Director of health give such permission?
- The government will only get disgraced with such officers
- Health ministry only has to face criticisms
- Minster Ponguleti is eliminating such corrupt officials in the Registration department.
- Don't be indifferent towards corrupt medical officers
- Why deputation not canceled only for Shirisha?
- Who is behind her?
- Who is responsible for getting a bad name for the medical department
- Is such busy is the Director of Health to take action against corrupt officials?
- At least why he is not showing any interest in inquiring about this issue?
- Revamping is urgently needed in the Health department
- First of all, transfer those officers who have been settled in one place for years together.
- Concentrate on those who are doing their own business neglecting their duties.
- Look how those are running private clinics and exploiting the masses.
- Recover the government funds swallowed by corrupt officials
- How far it is called genuine to give legal notice to 'Netidhatri' that advised to stop corrupt practices?
- Why government is giving such importance to corrupt officials in the Medical and health departments?

HYDERBAD,NETIDHATRI:

Legality applies to everybody and there is no need for partiality to show especially on government officials. Those who indulge in corrupt practices will face punishment in any form. Influence gives protection to some extent but when the issue reaches the threshold of the Court all the facts relating to corruption will come out without any hesitation. Here 'Netidhatri' wrote a story that is not fabricated. It exposed the real face of corruption taking place in the health department. When one official is unable to accept such a story, he/she might not indulge in corrupt practices or commit any mistakes. Another important thing is here to note is that; 'Netidhatri' didn't mention the name of any such official. It only said one 'official' in the district but did not mention 'Chief Medical Officer'. No official in the district responded to this news except Dr. Shirisha! She might have decided herself that this story is written mainly targeting her! This is nothing but a guilty conscience needs no accuser' and sent a legal notice to 'Netidhatri'. With this act, it became that she admitted that she indulged in corrupt practices, with the understanding that only the officer mentioned in that story. Then what is the need to send legal notice? The media and newspapers are only here to expose the corruption that prevails in society. The media never stands silent on corruption and immediately enters into the field to expose such fraudulent activities after having learned about them. That will make them stand before society. Highly educated personalities know it well. Why other medical officers in the district had not responded to this story except Dr. Shirisha? Why are allegations coming only against her? Does what she calls 'Self-respect' not come to her remembrance while indulging in corrupt practices? Is corruption held or not is the important question here. 'We continue our corrupt practices and will send a legal notice to media that exposes such fraudulent activities' is becoming an attitude of corrupt officials. Simply by sending legal notices...could it 'wrong' become 'right'? Injustice caused gets eliminated?

If any official feels such news is false, they can have the freedom to condemn it strongly through the media itself. Are government officials not answerable to anybody? There is no meaning in sitting ideal and showing indifference towards their activities. Self self-respect only confined to Dr.Shirisha? When she abused her subordinates in the name of their cast, why she didn't call back to her mind about this 'self-respect'? Why she couldn't be attentive in treating her subordinate employees as human beings? Is it not the fact that the funds allocated for whitewashing the hospitals in the district were misused? If not misused then tell the facts about such expenditure made. This is the primary responsibility of Dr.Shirisha as the Chief Medical officer of the district. Why she is not saying that the Central Government funds are not misused? While all deputations in the medical department were cancelled in the state, why did she only remain in her place? Are government rules not applicable to her? Is the government giving a special G.O. in favor of her? Even after the government has changed, when doing duties against the rules, the media never kept silent without raising this question. Then how can you link it to your self-respect? Those who are in public life and taking salaries from the taxes paid by the people must remain answerable.

Here Dr. Shirisha must give answers to some questions. First of all, she has forgotten her responsibility to give an explanation to the story published in Netidhatri. Just by filing the defamation petition the truth never becomes false and the corruption never gets legality. The story field is nothing but its duty. There is no place for personal rivalry and caste, religion, gender, and language discrimination. Any government official indulging in corrupt practices is illegal. While diverting the funds, are you unaware of this fact? Is it not illegal to allocate the contract ignoring the rules? Now people have no goodwill on government officials. With the illegal acts of some employees, all those who are working in this system have been facing antagonism. Exposing such fraudulent activities is the primary responsibility of the media. Recently Election Commission took action against some employees who conducted some meetings. 'Netidhatri' supported them and played a key role in reinstating them in their positions. Here 'Netidhatri' exposed the fault in the decision of the Election Commission. That is the news value of 'Netidhatri'.

Those who indulge in corrupt practices continue their fallacious arguments. Those who show their finger to the media exposing their faults must remember that three fingers are showing towards them! Previously one sub-registrar indulged in fraudulent activities, pretending herself as a social worker. She continued her corrupt practices in an unrestrained manner. Then 'Netidhatri' had been published stories continuously exposing her corruption behind the name of a social worker. In response to these stories, she sent a legal notice in the name of self-respect. Finally, she was caught red-handed by ACB and now all her accumulated properties in a fraudulent manner are coming out. Now the victims of her coming out and exposing her real face. For that 'Netidhatri' wrote several stories against sub-registrars and those involved in corrupt practices. That is the sincerity of 'Netidhatri'. For two decades 'Netidhatri' faced several such corrupt people. Now the small employees who have been facing difficulties with this District medical officer told their plights to 'Netidhatri'. They detailed the injustice caused to them and how their lives fell into jeopardous situations. The tribal employees also detailed how they were being mistreated by her. 'Netidhatri' exposed only those things told by them. Hatred by these stories which exposed her real face, she sent legal notice to 'Netidhatri'. Just by sending legal notices, the corruption activities never go behind the screen. At the same time, any government official requires permission from his superior before issuing a legal notice to the media. It also requires revealing from whom such officer she got permission to issue this legal notice.

Respected minister...look at those officials who are spoiling the reputation of the department. Some officials who came on deputation have been settling in their seats for years together and are unwilling to go to their original places. Present Revanth Reddy government cancelled those deputations. Why these cancellation orders do not apply to the Bhadradri-Kottagudem Medical officer remains a big question. Until now, that officer continued in her place with the support of elders from her 'cast'. When this issue was taken to the notice of the Director of Health, he just escaped by saying no time for him to conduct the inquiry. It is an astonishing fact that how are these government officials settling in one place against the rules? Giving excess freedom to government employees is not good for the system. There were several incidents in which governments fell victim to the acts of corrupt officials. Only those officials who work in a disciplined manner can be able to earn a good reputation for the government. People also express their confidence in such officials. The previous BRS government brought the 'Dharani' scheme. Even though the intention of the government is good, the attitude of revenue and registration officials caused problems for the people. This created a negative impact indirectly on the Government that caused the defeat of the government in previous elections. With this experience, the present Government must conduct review meetings from time to time to analyze the prevailing situation. Now Minster Ponguleti srivinas reddy has been taking stern actions against corrupt officials in the Registration office and cleaning the entire department. Now Health Minister Damodara Rajanaraisimha shall take steps to revamp the department. He must concentrate on those corrupt officials by taking account of news coming in the media against them. There are some allegations that such corrupt officials are doing some favor to concerned ministers to retain them in their current places where they have been continuing. Such officials have the feeling that they have been something special. In this background, the government needs to concentrate on the Bhadradri-Kottagudem medical department.



Scan QR to hear and read this news in our Netidhatri




# "రాజకీయ"! "చదరంగంలో" "విజేత ఎవరు"




## సికింద్రాబాద్‌లో ఎవరి బలం ఎంత?

నేటిధాత్రి, స్టేట్ బ్యూరో:
రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల రాజకీయం రసవత్తరంగా మారింది. గ్రేటర్ పరిధిలో ప్రధాన పార్టీలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. ముఖ్యంగా మూడు మేజర్ పార్టీలు సికింద్రాబాద్ పార్లమెంటు స్థానాన్ని కైవసం చేసుకోవాలని చూస్తున్నాయి. సిట్టింగ్ సీటును కాపాడుకోవాలని బీజేపీ, ఎమ్మెల్యేలం గెలిచాం.. ఒక్కసారైన గులాబీ జెండా సికింద్రాబాద్‌లో ఎగురవేయాలని బీఆర్ఎస్, ఈసారి కచ్చితంగా సీటును హస్త గతం చేసుకోవాలని కాంగ్రెస్ ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నాయి.

### 'హస్తం' అభ్యర్థి ఆగడాలను మరిచిపోతారా?

సికింద్రాబాద్ బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థుల బలాబలాలు పరిశీలిస్తే.. కాంగ్రెస్ పార్టీ నేతలు ఇండియా కూటమే అధికారంలోకి రాబోతుందని వారితోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుబాటులోకి వస్తాయని ప్రచారం చేస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ఎమ్మెల్యేగా గెలుపొంది.. ఇటీవల కాంగ్రెస్‌లో చేరారు. ఆయనను హస్తం పార్టీ ఎంపీ అభ్యర్థిగా బరిలో దించింది. ఖైరతాబాద్ నియోజకవర్గంలో చేసిన భూకబ్జాలు, అవినీతి అక్రమాలను కప్పి పుచ్చుకునేందుకే 'దానం' అధికార పార్టీలో చేరారనే విమర్శలు ఆయనపై ఉన్నాయి. నాగేందర్ బీఆర్ఎస్ లో ఉన్న సమయంలో ఆయన చేసిన కబ్జాలపై అత్యధికంగా ప్రెస్ మీట్లు పెట్టింది కాంగ్రెస్ పార్టీయే. నాటి కాంగ్రెస్, నేటి బీఆర్ఎస్ నాయకుడు దాసోజు శ్రవణ్, సీఎం, పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి ఖైరతాబాద్ పేదల భూములను, నాలాలను దానం ఆక్రమించాడని నిత్యం ప్రెస్ మీట్లు పెట్టి యుద్ధమే చేశారు. అక్రమార్కుడు, కబ్జారాయుడు, నాలాలు కబ్జా చేస్తాడని ఖైరతాబాద్ ప్రజలకు పట్టిన శని విమర్శించిన రేవంత్‌రెడ్డి.. కాంగ్రెస్ పార్టీలో చేరగానే లీడర్?షిప్ , క్యాడర్‌మద్దతిస్తదా దొంగ అన్న నోళ్లే.. మళ్లీ దొర అంటాయా ఖైరతాబాద్ ఒక్క నియోజకవర్గంలోనే ఈయన ఆక్రమణల ఆగడాలు తట్టుకోలేని జనం .. ఎంపీగా గెలిపిస్తే.. సికింద్రాబాద్ లో పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాల్లో ఈయన అవినీతి దందాను తట్టుకోగలరా అంటే నో అనే సమాధానమే వస్తోంది. ఒక వేళ దానం నాగేందర్ తెలంగాణ ఉద్యమకారుడనుకుంటే అదీ కాదు. నాడు ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమంలో మంత్రి హోదాలో ఉండి ఉద్యమకారులను లాఠీలతో తరిమిన ఉద్యమద్రోహిగా ఆయనపై ముద్ర ఉంది.

### కిషన్‌రెడ్డి వెంట కమలం క్యాడర్ నడుస్తదా?

ఇక బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి విషయానికి వస్తే.. ఈసారి మళ్లీ గెలిచి తన సీటు సుస్థిరం చేసుకోవాలని బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి చూస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఆయన పాదయాత్ర, ఒక విడత ప్రచారం కూడా చేశారు. ఇప్పుడు రెండోసారి ప్రచారం చేస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమాలు మోదీ హవా పనిచేస్తుందని కిషన్‌రెడ్డి భావిస్తున్నారు. కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తుందని, మోడీ హ్యాట్రిక్ ప్రధాని అవుతారని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఆ పార్టీని గెలిపిస్తే కేంద్రం నిధులతో నియోజకవర్గాలన్ని మరింత అభివృద్ధి చేస్తామని చెబుతోంది. అయితే బీజేపీలో బీసీ నాయకత్వాన్ని ఎదగనీయకుండా కిషన్? ఒడ్డి అణిచివేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. రాష్ట్రంలో పార్టీకి క్రేజ్ తెచ్చిన కీలక సమయంలో బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తప్పించి ఆ స్థానం తాను ఆక్రమించాడన్న అపవాదు కూడా ఉంది. పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు అమ్ము కుంటున్నారన్న విమర్శలు సొంత పార్టీ నేతలే కిషన్ రెడ్డిపై చేయడం గమనార్హం. ఆ కోవలోనే మాధవీలతకు టికెట్ ఎట్లా ఇస్తరు అంటూ పార్టీ నాయకులే కిషన్‌రెడ్డిని ప్రశ్నించిన సందర్భాలు ఉన్నాయి. పార్టీలో రాజాసింగ్ ను సస్పెండ్ వ్యవహారంలోనూ కిషన్‌రెడ్డి పాత్ర ఉందని బహిరంగంగానే ఆరోపణలు వచ్చాయి. బీజేపీ శ్రేణులు పూర్తి స్థాయిలో కిషన్‌రెడ్డికి మద్దతిస్తరా? కిషన్‌రెడ్డి వెనుక ఉన్నవాళ్లంతా మద్దతు దారులేనా అన్న చర్చ సాగుతోంది.

### గెలుపు మాదే అంటున్న పద్మారావు గౌడ్

మరోవైపు సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఆరింటిని కైవసం చేసుకున్న బీఆర్ఎస్, ఈసారి పార్లమెంటు స్థానం కూడా కైవసం చేసుకుంటామనే ధీమాతో ఉంది. బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు సిటింగ్ ఎమ్మెల్యే, పైగా డిప్యూటీ స్పీకర్ గా పని చేశారు. గతంలో కూడా ఎక్సైజ్ శాఖ మంత్రిగా పని చేసిన అనుభవం ఉంది. దీంతో ఎన్నికల్లో కారు దూసుకుపోవడం ఖాయమని అంతా భావిస్తున్నారు. మరోపక్క రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఇతర పార్టీల నేతలు భారీగా కాంగ్రెస్ పార్టీలోకి వలస వెళ్తున్నారు. దానిపైనే పద్మారావు కొంత ఆందోళన చెందుతున్నారు. ఏదేమైనా బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని గులాబీ పార్టీ ప్రచారం చేస్తోంది. విభజన హామీలపై పోరాడిన ఏకైక పార్టీ బీఆర్ఎస్‌నే అంటూ ప్రచారంతో హోరెత్తిస్తుంది.

- సిట్టింగ్‌నిలుపుకునేందుకు బీజేపీ ఎత్తులు
- ఎమ్మెల్యేలు మేమే.. ఎంపీ మాదే అంటున్న బీఆర్ఎస్
- అధికారం అండతో గట్టెక్కుతామంటున్న కాంగ్రెస్
- కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ పై 'ఖైరతాబాద్ కబ్జాకోరు' అన్న ఆరోపణలు!
- బీఆర్ఎస్‌లో ఉండగా అక్రమాలను ఎండగట్టిన కాంగ్రెస్
- ప్రెస్‌మీట్లు పెట్టి 'దానం' పై యుద్ధమే చేసిన రేవంత్, దాసోజు శ్రవణ్
- ఇంత సడెన్‌గా క్యాడర్ నాగేందర్‌తో కలిసి నడుస్తదా?
- ఎమ్మెల్యేగా నాలాలు మింగినోడు ఎంపీ అయితే పరిస్థితేంటీ?
- తెలంగాణ ఉద్యమంలోనూ.. 'దానం'కు చెడ్డపేరే..!
- బీజేపీలో బీసీలను ఎదగనీయని నేతగా కిషన్‌రెడ్డికి పేరు!
- ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు అమ్ముకున్నాడన్న ఆరోపణలు..
- నాయకత్వంతో సఖ్యత ఉన్నా.. క్యాడర్ వెంట నడుస్తదా?
- ఎమ్మెల్యేల బలం, పద్మారావు క్లీన్ ఇమేజ్ నమ్ముకున్న బీఆర్ఎస్
- తొమ్మిదేళ్ల బాలుడి నుంచి.. తొంభై ఏండ్ల వృద్ధుల వరకు "పజ్జన్న"గా ప్రజాభిమానం
- పార్టీలకతీతంగా అభివృద్ధి ప్రదాతగా గుర్తింపు
- గెలుపు అవకాశాలున్నా.. భయపెడుతున్నలీడర్ల జంపింగ్స్

**కానీ ఓటర్లు మాత్రం మౌనం వహిస్తున్నారు. మరి ఈసారి సైలెంట్ ఓటింగ్ ఎవరికి మేలు చేస్తుందన్నదానిపై రేపటి నుంచి 'నేటి ధాత్రి' విశ్లేషణాత్మక కథనాలు..**



# నేటిధాత్రి

నిష్పక్షపాత వార్తల నిజరూపం

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



గురువారం 2-05-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 28 రూ॥ 6.00








# మెదక్ మొనగాడు వెంకట్రామ్ రెడ్డే!





## అటు కేసీఆర్ ,ఇటు హరీష్ ఇద్దరి ఆశీస్సులు

- ఆది నుంచి మెదక్ బిఆర్ఎస్‌కు కంచుకోట.
- కాంగ్రెస్ హయాంలో మెతుకుకు దిక్కులేని సీమ.
- పదేళ్ల బీఆర్ఎస్ కాలంలో మెదక్ అన్నపూర్ణ.
- కాంగ్రెస్ వచ్చింది...కరువొచ్చింది.
- మెదక్ మెతుకుకోసం మళ్ళీ తల్లడిల్లుతోంది.
- నిన్నటి దాక మంజీర పరవళ్లు తొక్కింది.
- కాంగ్రెస్ రాగానే ఎండిపోతోంది.
- బీఆర్ఎస్ హయాంలో మెదక్ అంతా సస్యశ్యామలం.
- కాంగ్రెస్ రాగానే ఎడారి మయం.
- ఆనాడు ఇందిరా గాంధీ గెలిచినా చేసిందేమీ లేదు.
- ఇప్పుడు కాంగ్రెస్ ఒరగబెట్టేదేమీ లేదు.
- వనరులను వినియోగించడం కాంగ్రెస్‌కు చేతకాదు.
- బీఆర్ఎస్ గెలిస్తే అభివృద్ధికి తిరుగుండదు.
- మెదక్ మేలు కోరేది బీఆర్ఎస్సే.
- మెదక్ గడ్డ ఎప్పుడైనా బీఆర్ఎస్‌దే
- కాంగ్రెస్ కాలంలో మెతుకు కోసం ఏడ్చిన సీమ!
- కేసీఆర్ చలువతో మెదక్ పచ్చని పొలాల కోనసీమ!!

12లో

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



గురువారం 2-05-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 29 రూ॥ 6.00




## బీజేపీ రాజ్యంగా రద్దుకు కుట్ర

- రిజర్వేషన్ల రద్దుకూ కుట్రలు
- పూర్తి ఆధారాలు నా వద్ద ఉన్నాయి
- నా గడ్డమీదకు వచ్చి నన్నే బెదిరిస్తారా
- కేసీఆర్ బెదిరింపులకే లొంగలేదు
- గుజరాత్ వాళ్లకు లొంగుతానా
- జగిత్యాల జనజాతర సభలో మోడీపై రేవంత్ నిప్పులు

**జగిత్యాల, నేటిధాత్రి :**
దేశంలో రాజ్యాంగాన్ని రద్దు చేసేందకు కుట్ర జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. ఇందుకు సంబంధించిన పూర్తి ఆధారాలు తన దగ్గర ఉన్నాయని సాయంత్రం 4 గంటలకు ప్రెస్ మీట్ పెట్టి చెబుతానని తెలిపారు. దేశంలో బీజేపీ రిజర్వేషన్లు తీసేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. కులగణనకు మోదీ ఒప్పుకోలేదని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ కులగణన చేస్తామని రాహుల్ గాంధీ చెప్పారని తెలిపారు. దేశ సంపదను మోదీ, అదానీ, అంబానీలకు దోచి పెట్టారని ఆరోపించారు. కోరుట్లలో నిర్వహించిన కాంగ్రెస్

7 లో

## అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్‌పై ఎందుకు నిషేధం విధించలేదు..?





- నా ప్రాణం ఉన్నంత వరకు తెలంగాణకు అన్యాయం జరగనివ్వను..
- ప్రతి క్షణం ప్రజల కోసం.. ప్రతి క్షణం ప్రగతి కోసం.
- ఆటో డ్రైవర్లకు న్యాయం జరిగేదాకా బీఆర్ఎస్ కొట్లాడుతది.
- కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి.
- మహబూబాబాద్ రోడ్ షో లో ధ్వజమెత్తిన కేసీఆర్

**మహబూబాబాద్ : నేటిధాత్రి :**
అడ్డగోలు మాటలు మాట్లాడిన రేవంత్ రెడ్డి మీద నిషేధం పెట్టలేదు.. కానీ నా మీద ఈసీ నిషేధం విధించింది అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ధ్వజమెత్తారు. 48 గంటలు నా ఎన్నికల ప్రచారంపై నిషేధం విధిస్తే.. దాదాపు 96 గంటల పాటు లక్షలాది బీఆర్ఎస్ కార్యకర్తలు అవిశ్రాంతంగా పని చేస్తారు అని కేసీఆర్ తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కేసీఆర్ బస్సు యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్‌లో కేసీఆర్ ప్రసంగించారు.

పార్లమెంట్ ఎన్నికలు తరుణంలో మీ అందరు కూడా ఇంత ఆవేశపూరితంగా ఇక్కడిక రావడం చాలా సంతోషంగా ఉంది. ఈ రోజు ఎక్కువ టైం లేదు నాకు. ఈసీ నా మీద నిషేధం పెట్టింది. మహబూబాబాద్ అభివృద్ధి చెందాలని, మనందరం కూడా ఆలోచన చేసి రాష్ట్రంలో మారుమూల ప్రాంతమైన దీన్ని జిల్లాగా ఏర్పాటు చేసుకున్నాం. ఈ రోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం మహబూబాబాద్ జిల్లాను రద్దు చేస్తామని చెబుతుంది. మహబూబాబాద్ జిల్లా ఉండాల్నా..? పోవాల్నా..? మహబూబాబాద్ జిల్లా ఉండాలంటే, ఈ ముఖ్యమంత్రి మెడలు వంచాలంటే ఇక్కడ మాలోత్ కవిత గెలవాలి. మహబూబాబాద్ జిల్లాను కేసీఆర్ ఏర్పాటు చేసిండు.. మరి ఉండాల్నా..? ఊడిపోవాల్నా..? జిల్లా ఉండాలంటే కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి.. మాలోత్ కవిత గెలవాలి అని కేసీఆర్ సూచించారు.

### ఆటో డ్రైవర్లకు న్యాయం జరిగేదాకా బీఆర్ఎస్ కొట్లాడుతది..

ఈ ఏరియాలో తాగునీరు వచ్చేది కాదు. కాంగ్రెస్ 59 ఏండ్ల పాలనలో ఎస్సారెస్పీ స్టేజ్ 2 అని చెప్పి ఎన్నడూ నీళ్లు తీసుకురాలేదు. కాళేశ్వరం కట్టిన తర్వాత నేను చాలా కష్టపడి స్థానిక నాయకుల ఆధ్వర్యంలో వెన్నవరం కాల్వ తవ్వాక నీళ్లు వచ్చాయి. ఈ ఏడాది నీళ్లు రాలేదు. ఏ కారణం చేత, ఎందువల్ల రాలేదో ఆలోచించాలి. కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపించి, అడ్డగోలు హామీలిచ్చి రైతుల ఉసురు పోసుకుంటున్నది. రైతుబంధు ఇవ్వలేదు. మహిళలకు రూ. 2500 వచ్చాయా..? తులం బంగారం వచ్చిందా%%? ఏది కూడా రాలేదు. కానీ అనేక హామీలు ఇచ్చారు. ఒక్కటే ఒక్క హామీ ఉచిత బస్సు నెరవేరిస్తే, భయంకరంగా ఆటో రిక్షా కార్మికులు రోడ్డున పడ్డారు. ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకుంటున్నారు. బతుకులు ఆగమైపోతున్నాయి. ఒక స్కీం పెడితే మంచిదే కానీ ఆ స్కీం పెట్టినప్పుడు వచ్చే బాధలు, ఇబ్బందులు గమనించి ఆటో రిక్షా కార్మికులకు న్యాయం చేయాలి. ఆ న్యాయం జరిగేదాకా బీఆర్ఎస్ కొట్లాడుతది అని కేసీఆర్ తేల్చిచెప్పారు.

### కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి..

ఇవాళ ఈసీ నా మీద నిషేధం విధించింది. 48 గంటల పాటు కేసీఆర్ ప్రచారం చేయొద్దని ఆదేశించింది. ఇదే రేవంత్ రెడ్డి నీ పేగులు మెడలు వేసుకుంటా.. నీ గుడ్లు పీకుతా అని అడ్డగోలు మాటలు మాట్లాడితే రేవంత్ రెడ్డి మీద నిషేధం పెట్టలేదు. కానీ నా మీద నిషేధం పెట్టింది. ఈ 48 గంటలు నా ప్రచారాన్ని నిషేధిస్తే.. దాదాపు 96 గంటలు లక్షలాది బీఆర్ఎస్ కార్యకర్తలు అవిశ్రాంతంగా పని చేస్తారు. కాంగ్రెస్ దుష్ట పరిపాలనకు అనేక మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. చొప్పదండి నియోజకవర్గంలో 15 రోజుల నుంచి వడ్లు కొనకపోతే తట్టుకోలేక వడ్లు ఆరబెడుతూ ఓ రైతు అక్కడనే గుండె ఆగిపోయి చనిపోయాడు. ఈ రోజు కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపించి, ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసింది.

ఈ ఎన్నికల్లో వారే గెలిస్తే మళ్లీ మోసం చేస్తారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి. మీ తరపున ఉన్న బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలి అని కేసీఆర్ కోరారు.

## కేసీఆర్ కార్మిక పక్షపాతి

- కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయగలరా
- సీఎం రేవంత్‌వి వ్యర్థ ప్రయత్నాలు
- తెలంగాణ భవన్ మేడు వేడుకల్లో కేటీఆర్





**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే తెలంగాణనే లేకుండా చేయాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలంటే రేవంత్ రెడ్డి వల్ల కాదు.. ఆయన జేజమ్మ వల్ల కూడా కాదు అని కేటీఆర్

7 లో



## సీఎం రేవంత్ రెడ్డిపై ఈసీకి ఫిర్యాదు

### బీఆర్ఎస్ పార్టీ

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ ఈసీకి ఫిర్యాదు చేసింది. ఓయూ హాస్టల్స్ చీఫ్ వార్డెన్ సర్క్యులర్‌ను ఫోర్జరీ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంపై రేవంత్ రెడ్డిపై ఎన్నికల

7 లో

## కడియం శ్రీహరి, తెల్లం బాలరాజులకు హైకోర్టు నోటీసులు

- తదుపరి విచారణ జూన్ 5కు వాయిదా

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా గెలిచి.. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దీనికి

7 లో

## తెలంగాణలో నిప్పుల వాన.!

### జగిత్యాల జిల్లాలో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రత



7 లో

## బీజేపీ గోబెల్స్ ప్రచారం

### అప్రమత్తంగా ఉండాలన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట, నేటిధాత్రి :**
బీఆఆర్ఎస్ పార్టీపై బీజేపీనేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రా మిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. గతంలో దుబ్బాక నుంచి ఫేక్ వీడియోలు చేసి ప్రజలపై వదిలిన విషయాన్ని గుర్తు చేశారు. బీజేపీ చేసే అబద్దాలు, గ్లోబల్ వీడియోలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. బీజేపీ అభ్యర్థిపై ఈసీకి ఫిర్యాదు చేస్తాం. రేపు పోలీసులు స్టేషన్‌లో కేసు పెడతామని స్పష్టం చేశారు. వెంకట్రామిరెడ్డికి జనంఅడుగు అడుగునా నీరాజనం పలుకుతున్నారు. కేసీఆర్ కోరిక మేరకు వెంకట్రామిరెడ్డి పోటీ చేస్తున్నారు. వెంకట్రా మిరెడ్డి మచ్చలేని మనిషి, తెల్ల పేపరు లాంటి వ్యక్తి అని కొనియాడారు. అందరు ఆస్తులు సంపాదించుకోవాలనుకుంటే అతను ఆస్తి పంచి పెడుతమంటున్నాడని పేర్కొన్నారు. అందరిలాగా డబ్బుకు విలువ ఇవ్వకుండా కేవలం ప్రజలకు సేవ చేయడానికి వచ్చారన్నారు. ఇలాంటి మంచి మనసున్న మారాజును భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. గతంలోనూ దుబ్బాక నుంచి నకిలీ వీడియోలు చేసి వదిలారని, బిజెపి అబద్దాలు విని, వీడియోలు చూసి ప్రజలు మోసపోవద్దని సూచించారు. దుబ్బాక అసెంబ్లీ ఎన్నికలప్పుడు రఘునందన్ రావు అబద్దాలు చెప్పి గెలిచారని దుయ్యబట్టారు. రఘునందన్ రావు తప్పుడు మాటలు మానుకోవాలని చురకలంటించారు. మెదక్



బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డితో కలిసి హరీష్ రావు ప్రచారం నిర్వహించారు. సిద్దిపేటలోని కోమటి చెరువు సమీపంలో ఉన్న పార్క్ వాకింగ్ వచ్చిన వారితో హరీష్ ముచ్చటించారు. వాకింగ్ అనేది ఆరోగ్యకరమైన అలవాటు అని, వాకింగ్ తో ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని ఆయన వివరించారు. ప్రజలకు సేవ చేసేందుకు వెంకట్రామిరెడ్డి రాజకీయాల్లోకి వచ్చారన్నారు.



7 లో

## సికింద్రాబాద్‌లో బంపర్ మెజార్టీ

- కాంగ్రెస్ గ్యారెంటీలే గెలిపిస్తాయి
- బీఆర్ఎస్‌లో స్వేచ్ఛను కోల్పోయా
- అంజన్‌కుమార్‌తో కలసి ప్రచారంలో దానం



## నల్లగొండలో ఎగిరేది గులాబీ జెండానే

### రెండు ఎంపి సీట్లను గెలుస్తామన్న జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట, నేటిధాత్రి :** ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు లోక్‌సభ స్థానాల్లో ఎగిరేది గులాబీ జెండానే అని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సూర్యాపేట నియోజకవర్గంలోని చివ్వెంల మండలం



7 లో

## రైతు సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

- 12సీట్లు గెల్చుకుని కేంద్రంలో నిలుస్తాం
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



## సంక్షేమ కార్యక్రమాలకు డబ్బులు ఏవీ

- మద్యం ఆదాయంమే సర్కార్‌కు ఆధారం
- అలవిగాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్
- మల్కాజిగిరి బిజెపి అభ్యర్థి ఈటెల విమర్శలు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
రాష్ట్ర ప్రభుత్వం వద్ద అప్పులే తప్పు.. సంక్షేమ పథకాల కోసం నిధులు లేవని, లంకెబిందెలు ఉన్నాయని వస్తే.. ఖాళీ ఖజానా కనిపిస్తోందని రేవంత్‌రెడ్డి ఎన్నో మీటింగుల్లో గోడు వెళ్లబోసుకున్నది నిజం

7 లో

# నేటిధాత్రి
## జిల్లాల అనుబంధం
02-05-2024 గురువారం

## గుడుంబా స్థావరాల పై ఉక్కు పాదం మోపిన పోలీసులు



**మహాముత్తారం నేటిధాత్రి:**
మ హ ముత్తారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామం శివారులలో అటవీ ప్రాంతంలో రెడ్డిపల్లి గ్రామానికి చెందిన వలువురు కుటుంబ తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లుగా అందిన సమాచారం మేరకు మహాముత్తారం పోలీస్ స్టేషన్ ఎస్సై మహేందర్ కుమార్ ఆధ్వర్యంలోసిబ్బంది దాడి చేయగా రెడ్డిపల్లి పరిసర ప్రాంతాల్లోని అటవీ ప్రాంతంలో సుమారు 9 ప్రాంతాల్లో తయారు కేంద్రాలు గుర్తించి సుమారు 6600 చక్కర ద్రావకాన్ని ధ్వంసం చేసి సుమారు 220 లీటర్ల గుడుంబాను స్వాధీనపరచుకొని ముగ్గురు వ్యక్తుల పైన కేసులు నమోదు చేయడమైనది మరియు మరికొంతమంది గుడుంబా తయారీదారులను గుర్తించవలసి ఉంది వారిని గుర్తించిన తర్వాత వారిని పైన కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి గెలుపు ఖాయం



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గం భుత్పూర్ మండలం తాటిపర్తి గ్రామంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి కి మద్దతుగా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా బి ఆర్ ఎస్ పార్టీ ఎం పి, అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లడుతు, పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గం లో ఏక్కడి కి వెళ్లిన ప్రజలు బి ఆర్ ఎస్ వైపే మొగుచుపుతున్నారని, ప్రజల ఆదరణ చూడలేక.. సీఎం రేవంత్ రెడ్డి ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారని, మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉన్నారని మన్నే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ తమ ఓటుతో సీఎం రేవంత్ రెడ్డికి తగు గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డికి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.. కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,రైతులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మన్నే శ్రీనివాస్ రెడ్డి కి మద్దతు పలికారు. నారాయణపేట నియోజకవర్గం దామరగిద్ద మండల కేంద్రంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా నారాయణపేట మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి ,మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ ,మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థికి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు..కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,రైతులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మన్నే శ్రీనివాస్ రెడ్డి కి మద్దతు పలికారు.

## పి జడ్చర్ల టౌన్ దళిత బస్తీ లో బిజెపి ఇంటింట ప్రచారం



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
బీజేపీ పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి డీ కే అరుణమ్మ గెలుపు కోసం బిజెపి ఇంటింట ప్రచార కార్యక్రమంలో 140,141,142 పోలింగ్ బూత్లలో నరసింహులు చిన్న అంజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొంగళి శ్రీకాంత్ పాల్గొని, నరేంద్ర మోడీ దేశానికి చేసిన సేవలు వివరిస్తూ ఎంపీ అభ్యర్థి డీకే అరుణమ్మను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాము చిన్న అన్న ఎస్సీ మోర్చా టౌన్ ప్రధాన కార్యదర్శి శివకుమార్ యువ నాయకులు మొగలిప్ప రాము చిన్న దీపల్లి శ్రీనివాసులు రాజు సురేష్, ముఖ్య నాయకులు అండాలు శోభా పాల్గొన్నారు..

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మే డే



**వనపర్తి, నేటిదాత్రి:**
తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మే డే సందర్భంగా కార్మిక డాఎగురవేశారు నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు బి. రాములు గారు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో పనిచేసే కర్షకులు నేటి వరకు కూడా 24 గంటలు శ్రమిస్తూనే ఉన్నారు. వీరికి ఇప్పటికీ పూర్తి స్వేచ్ఛ లేదు. ఇలా వివిధ రంగాల్లో ఎక్కువ పని గంటలు పనిచేస్తూనే ఉన్నారు. అయినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగాలు చట్టబద్ధతను పాటించడం లేదు. కాబట్టి ఇప్పటికైనా పని గంటల్లో మార్పు రావాలని కోరారు అలాగే చిన్నపిల్లలు కూడా పనిలో ఉండకుండా వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ముఖ్యంగా స్వర్గీయమాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కూడు ,గూడు, నీడ అనే నినాదంతో శ్రామికుల చిహ్నంగా తెలుగుదేశం పార్టీ జెండాను ఏర్పాటు చేసి తన ఔన్నత్యాన్ని చాటుకున్న గొప్ప నాయకుడు అని అన్నారు ఈ కార్యక్రమంలో హోటల్ బలరాం , అవుల శ్రీను ,చిన్నయ్య, హుస్సేన్, మ్యాదరి బాలయ్య, కాగితాల లక్ష్మయ్య ,చిట్యాల బలరాజ్, రాధాకృష్ణ , బాలయ్య ,గోపాలకృష్ణ ,కార్మిక నాయకులు కొత్త గొల్ల శంకర్, ద్యారపోగు బాలరాజు, ఫారుక్, గంధం కృష్ణయ్య తదితరులు పాల్గన్నార

## ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
రామకృష్ణాపూర్ పట్టణంలోని బీ జోన్ రజక సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. రజక సంఘం గౌరవాధ్యక్షులు గాండ్ల సమ్మయ్య, అధ్యక్షులు నడిగోట తిరుపతి లు అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... కార్మికులకు, కర్షకులకు 138వ మే డే శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.కార్మికులు ఒకవైపు రక్తం చిందించుతుంటే మరోవైపు ఆ రక్తంలో తడచిన చుక్కలతోనే తమ పోరాటానికి చిహ్నంగా ఎర్రజెండా పైకెత్తి ధనికుల, భూస్వాముల, పెత్తందారుల, దోపిడీదారుల గుండెలు పగిలిపోయేలా చేసిన కార్మికుల ఐక్యత పోరాట రూపమే మేడే అని తెలిపారు. ప్రతి ఏడాది మే 1న అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం జరుపుకుంటామని అన్నారు. చికాగో ఇప్పుడు స్ఫూర్తిని పొంది ప్రజా పోరాటాల ద్వారా కార్మికుల హక్కులు సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు శంకర్ ,మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, కార్యదర్శి కంచర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాజయ్య, సంఘం సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిరక్షణలో కార్మికుల పాత్ర చాలా కీలకం

➤పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి



**సిరిసిల్ల, (నేటిధాత్రి):**
సిరిసిల్ల పురపాలక సంఘ పారిశుద్ధ్య కార్మికుల సంఘం మరియు సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన “మే” డే ప్రపంచ కార్మికుల దినోత్సవ వేడుకలను పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ... “మే”డే సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తు న్నామనీ అన్నారు. సిరిసిల్ల పురపాలక సంఘ అభివృద్ధిలో పరిశుభ్రత ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పురపాలక సంఘం కార్మికుల పాత్ర చాలా కీలకమైనదని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం పారిశుద్ధ్య కార్మికులు వారి ఆరోగ్యాన్ని పణంగా పెట్టి విది నిర్వహణలో భాగంగా పట్టణ పరిశుభ్రత కోసం వెలకట్టలేనిదని పారిశుధ్య కార్మికుల పట్ల గౌరవంగా నడుచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి ఉందని పారిశుధ్య కార్మికుల యొక్క గొప్పతనాన్ని తెలియజేసేలా మాట్లాడు తూ ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులందరికీ అందరికీ ప్రజలందరి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. పారిశుద్ధ్య కార్మికుల శ్రమ తెలిసిన నాయకులుగా పారిశుద్ధ్య కార్మికుల వేతనాలను గౌరవప్రదంగా పెంచి వారికి విధినిర్వహణలో అవసరమగు సేఫ్టీ కిట్లను అందిస్తూ ప్రభుత్వపరంగా వారికి అందించాల్సిన అన్ని రకాల సౌకర్యాలను కల్పించారు. అంతే కాకుండ కరోన సమయంలో పారిశుద్ధ కార్మికులు నిర్వహించిన సేవలకు గుర్తింపుగా వారికి 5 వేల రూపాయల చొప్పున గౌరవ ప్రోత్సాహకన్ని అందించారని గుర్తు చేశారు. అంతేకాకుండా వారికి పి.ఎఫ్ మరయు ఈఎస్ఐ వంటి సౌకర్యాలను కల్పిస్తూ ప్రతినెల కార్మికులకు క్రమం తప్పకుండా జీతాలు అందేలా చూశారని గుర్తు చేశారు. అనంతరం పారిశుధ్య కార్మిక నాయకులు దేవయ్య తో పతాకావిష్కరణ చేయించి ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ముసం రమేష్, కొడం రమణ, పారిశుద్ధ్య కార్మికుల సంఘం నాయకులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## చాలీ చాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్నాం

♦అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ యొక్క సమస్యలను పరిష్కరించండి
♦రాజన్న సిరిసిల్ల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కల్లూరి చందన



**సిరిసిల్ల, (నేటిధాత్రి):** “మే” డే సందర్భంగా రాజన్న సిరిసిల్లా జిల్లాకి విచ్చేసిన బీసీ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి , కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ ని మర్యాద పూర్వకంగా కలసి రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ మహిళ ప్రధాన కార్యదర్శి కల్లూరి చందన అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ యొక్క సమస్యల గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా చందన మాట్లాడుతూ గత బి.ఆ.ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎంతో మంది కుటుంబాల అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ లను వెట్టి చాకిరి చేయించి వారికి చాలి చాలని జీతాలతో మరియు ఉద్యోగ భద్రత లేక వారి కుటుంబాలు రోడ్డున పడడానికి కారణమయ్యేలా కేసీఆర్ ప్రభుత్వం పని చేశారనీ అన్నారు. దీని వలన వారంతా కేసీఆర్ ప్రభుత్వం పైన విసుగు చెంది కాంగ్రెస్ పార్టీ పైన నమ్మకం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి వారంతా కృషి చేసారన్నారు. వారి ప్రధాన సమస్యలైన వాటిలో 60 సంవత్సరాలు నిండిన వారి రిటైర్మెంట్ మెంట్ విషయంలో వారికి న్యాయం చేయాలని, వారికి వేసవి సెలవులు కల్పించాలని, వారికి నెలనెలా 1 తేదీన జీతాలు చెల్లించాలని, పనికి తగ్గ వేతనం ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కి విన్నవించడం జరిగిందన్నారు. ఇట్టి సమస్యల పైన వారి యొక్క న్యాయమైన డిమాండ్స్ గురించి మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తో వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వెంటనే చరవాణి లో మాట్లాడించడం జరిగిందన్నారు. అలాగే త్వరలో సీతక్కని సిరిసిల్లా కి రావాలని కోరుతూ చెప్పడం జరిగిందన్నారు. అందుకు సీతక్క త్వరలో వారి సమస్యలు అన్ని తీరుస్తామని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండి, అంగన్వాడీ లను నేను కడుపులో పెట్టుకొని చూసుకుంటానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి కల్లూరి చందన తో పట్టణ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సానియా, 21 వ వార్డు అధ్యక్షురాలు గోనె శరణ్య, కార్యదర్శి ఎదురుగట్ల వనిత, 22 వ వార్డు అధ్యక్షురాలు రోజా, పట్టణ ఉపాధ్యక్షులు గడ్డం కిరణ్ , నాయకులు రెబ్బ శ్రీను, రమేష్, అల్లం సాయి, రఫీక్ , ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల ఈశ్వర్ ను బారీ మెజారిటీ తో గెలిపించాలి



**ఎండపల్లి, నేటిధాత్రి:**
ఎండపల్లి మండలం పడకల్ గ్రామంలో పెద్ద పల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను బారీ మెజారిటీ తో గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం చేస్తున్నారు,పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు ఎండపెల్లి మండలం పడకల్ గ్రామంలో ఐకేపీ రైతులు హమాలీల తో మరియు ఉపాధి హామీ కూలీలతో కారు గుర్తు కు ఓటువేసి ఈశ్వర్ ను గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ కంది లావణ్య గ్రామశాఖ అధ్యక్షులు మేకల అంజి గాధం భాస్కర్ తెలంగాణ ఉద్యమ కారుడు పడిదం వెంకటేష్ బీసీ సెల్ మండల అధ్యక్షులు చింతల తిరుపతి ఎస్సి సెల్ మండల ఉపాధ్యక్షులు గౌరి చిరంజీవి పాల్గొన్నారులి

## బిక్షపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ గెలుపుకు సన్నాహక సమావేశం

♦కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి:**
చుంచుపల్లి మండలం. రుద్రంపూర్ గౌతమ్ పూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుమ్మడి శ్రీనివాస్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునుకు సన్నాహక సమావేశమును ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పేగడ బిక్షపతి పాల్గొని ఆయన మాట్లాడుతూ వామ పక్షాలు బలపరుస్తున్న ఖమ్మం ఎంపీ రామా సహాయం రఘురాం రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ కార్యకర్తలు , ఐఎన్టీయూసీ నాయకులు సైనికుల్లా పనిచేసి అత్యధిక మెజారిటీ కృషి చేయాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో ఆధార్ కొమురయ్య ,జిదుల రాజేశ్వరరావు , వినయ్ , చిన్ని , ఏలియా. గోవర్ధన్ రాజు , నరేందర్ , యాకూబ్ , మొగిలి , నిరంజన్ , చింటూ , కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

## మార్నింగ్ వాకింగ్ నామ





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి:** సమస్యలపై పార్లమెంట్ ను స్తంభింప జేశా ఈ గడ్డ వాసనలో పెరిగిన వాడిని ఇక్కడే చదువుకున్న భద్రాచలం – కొవ్వూరు రైల్వే లైన్ కోసం 120 లేఖలు రాశా పార్లమెంట్ ను స్తంభింప జేశా కొత్తగూడెం టౌన్ .బిఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరావు బుధవారం ఉదయం కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్, ప్రగతి మైదానం, సెంట్రల్ పార్క్ లో మేడే సందర్భంగా కార్మిక, శ్రామిక వర్గానికి మేడే దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించి, ఓట్లు అభ్యర్ధించారు. ఈ సందర్భంగా గ్రౌండ్ లో వాకింగ్ కోసం వచ్చిన ప్రతి ఒక్కరిని వ్యక్తి గతంగా కలిసి తన కారు గుర్తు పై ఓటు వేసిఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాను రాజకీయాల్లోకి రాకముందు పాల్వంచ కేటీపీఎస్ లో పనిచేసిన రోజులను, ఆనాడు కార్మికుల తో , తోటి ఉద్యోగులతో కలిసి మెలిసి ఉన్న పరిస్థితులను అవగతం చేసుకుని, గతస్మృతులను వారితో పంచుకున్నారు .ఖమ్మం జిల్లా ప్రజలు రెండుసార్లు తనను ఆశీర్వదించి మంచి మెజార్టీ తో గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే పార్లమెంట్ సాక్షిగా ఖమ్మం జిల్లా గొంతుకను వినిపించానని ,తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, జిల్లా జిల్లా సమస్యలపై పార్లమెంట్లో ప్రస్తావించి సాధించానని చెప్పారు రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, పెండింగ్ విభజన సమస్యలపై గళమెత్తా నని చెప్పారు . పార్లమెంటులో రాష్ట్రం నుంచి ఉన్న బిజెపి , కాంగ్రెస్ సభ్యులు ఏనాడు రాష్ట్ర ప్రయోజనాల గురించి మాట్లాడలేదని చెప్పారు .కనీసం తాను సాగిస్తున్న పోరాటానికి కూడా సహకరించ లేదని తెలిపారు .ఎంపీలందరూ లో తాను అత్యధిక రోజులు పార్లమెంటు హాజరై అందరికంటే ఎక్కువ సంఖ్యలో ప్రశ్నలు అడిగి ఉత్తమ పార్లమెంటేరియన్ గా పుట్టిన జిల్లా ఖ్యాతిని దేశం నలుమూలల వ్యాపింప జేశానని తెలిపారు . తాను పార్లమెంట్ లో ఉన్న ఎప్పుడు ఖమ్మం జిల్లా ప్రజల గురించే ఆలోచిస్తానని చెప్పారు .ఈ జిల్లా వాడినైన తనకు పాల్వంచ, కొత్తగూడెం తో ఎంతో అవి నాభావ సంబంధం ఉందని, ఈ ప్రాంతంలోనే తాను చదువుకున్నానని చెప్పా రు. పాల్వంచలో టెన్త్ వరకు, కొత్తగూడెంలో ఇంటర్ చదివానని , ఇక్కడి ప్రజలతో తనకు అనుబంధం ఉందని చెప్పారు .తెలంగాణ ప్రయోజనాలు కాపాడగలిగే సత్తా ఒక్క బి ఆర్ ఎస్ ఎంపీలకు మాత్రమే ఉందని చెప్పారు .తెలంగాణ ప్రయోజనాలు నెరవేరాలి అన్న ఈ ప్రాంత సమస్యలు పరిష్కరిస్కారం కావాలన్నా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించి కెసిఆర్ కు సంపూర్ణ మద్దతుగా నిలవాలని నామా నాగేశ్వరరావు కోరారు భద్రాచలం – కొవ్వూరు రైల్వే లైన్ కోసం పార్లమెంట్ సాక్షిగా ఎంతో పోరాటం చేశానని , కేంద్ర ప్రభుత్వానికి ఈ విషయమై 120 లేఖలు రాసి కేంద్ర మంత్రులను కలిశానని, ధర్నాలు చేసి పార్లమెంట్ సాక్షిగా కేంద్రాన్ని నిలదీశానని గుర్తు చేశారు .అలాగే ఈ ప్రాంత అభివృద్ధి విషయంలో తన ముద్ర ఉందని చెప్పారు .జాతీయ రహదారి నిర్మాణం లోనూ ,నూతన కలెక్టరేట్ నిర్మాణం లోనూ ,సింగరేణి సమస్యల పరిష్కారంలో పెద్ద ఎత్తున పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీయడం జరిగిందని చెప్పారు. సింగరేణి సంస్థను కేంద్ర కబంధహస్తాల నుంచి కాపాడటం కోసం పార్ల మెంటును స్తంభింపజేసి పార్లమెంట్ లోని గాంధీ విగ్రహం వద్ద ధర్నా లు కూడా చేయడం జరిగిందని తెలిపారు. సింగరేణి సంస్థ ను ప్రైవేటు పరం కాకుండా కాపాడుకొని కార్మిక వర్గానికి న్యాయం చేయడం జరిగిందని తెలిపారు . కొత్తగూడెంలో మెడికల్ కాలేజీ విషయంలోనూ తన ముద్ర ఉందని నామా గుర్తు చేశారు .కొత్త

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
02-05-2024 గురువారం



## జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులుగా గుగులోత్ కొమురెల్లి

**రఘునాథ్ పల్లి (జనగామ), నేటిధాత్రి :**
మండలంలోని కుసుమ్ బాయి బండ తండా గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూగులోత్ కొమురెల్లిని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ బుధవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనపూర్ ఇన్చార్జ్ సింగపురం ఇందిరా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు కొమురెల్లి మాట్లాడుతూ గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్ట కోసం పనిచేస్తానని అన్నారు. నా నియమాకండి సహకరించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి సింగపూర్ ఇందిరకు జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మేకల నరేందర్, మాసంపల్లి లింగాజి, లింగాల సుభాష్ రెడ్డి, కోళ్ల రవి గౌడ్, నునావత్ సుమన్, కొంకీస్ బాల్ రెడ్డి తదితలకు కృతజ్ఞతలు తెలిపారు.



# 'మే'డే స్ఫూర్తిలో ఉద్యమించాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య

**నర్సంపేట, నేటిధాత్రి :**
ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే స్ఫూర్తితో ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య పిలుపునిచ్చారు. మే డే ను పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలోని 11 సెంటర్లలో సిపిఎం పార్టీ జెండాల ఆవిష్కరణల కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వరంగల్ రోడ్డు కూడలి వద్ద సిపిఎం నర్సంపేట పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన చింతమల్ల రంగయ్య మాట్లాడుతూ చికాగో నగర పురవీధుల్లో పని గంటల తగ్గింపు కోసం జరిగిన వీరోచిత పోరాటంలో కార్మికులు అసువులు బాసిన సందర్భంగా ఆనాడు కార్మికుల హక్కులకు గుర్తుగా ఎర్రజెండా వెలిసిందని ఆ పోరాటం కాలక్రమేనా ఎనిమిది గంటల పని దినాన్ని సాధించి పెట్టిందని అన్నారు. కార్మికులతో 24 గంటలు పనిచేసే దాస్య సుంకలాల నుండి కార్మికవర్గానికి విముక్తి కలిగించిన పోరాటమే మేడే అని ఆ మేడేను కార్మిక వర్గం ప్రజలందరూ కలిసి జరుపుకోవాలని వారి హక్కులకు భంగం వాటిల్లిన సందర్భంలో ఆ ప్రభుత్వాల మీద పోరాటాలు ఉద్యమాలు చేసి హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.దేశానికి స్వతంత్రం వచ్చే 76 వసంతాలు గడిసిపోతున్న కేంద్రంలో 9 సంవత్సరాల కాలంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ఫ్యాక్టరీలను ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేస్తుందని అలాగే బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల శ్రమదోపిడి పెరిగిందని పెట్టుబడిదారీ వర్గాలకు కార్మికుల శ్రమను అదనంగా దోచిపెట్టడం కోసం కార్మిక చట్టాల సవరణతో పాటు ఎన్నో పోరాటాలతో సాధించుకున్న పని గంటల తగ్గింపును ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెంచిన ఘనత ఈ బిజెపి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ ఆర్టీసీ కార్మికుల హక్కులను ఉపాధి హామీ కూలీలను పనులు దొరకకుండా నిధుల కోతల విధిస్తున్నాయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టంలో ఉన్నటువంటి కూలీల హక్కులను హరించి వేస్తూ పాలన కొనసాగిస్తున్నాయని అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించి వారికి పని భద్రత లేకుండా చేస్తుందని చెప్పారు. అలాగే వీఆర్ఏలు గ్రామపంచాయతీ కార్మికులు ఆశాలు అంగన్వాడి ఇతర రంగాల కార్మికుల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పెరిగిన ధరలకు అనుగుణంగా వారి వేతనాలు పెంచకపోవడం దారుణమన్నారు. రాబోయే రోజుల్లో విప్లవాన్ని జయప్రదం చేసుకోవడం కోసం ప్రజలందరూ ఐక్యంగా పోరాడి వారి హక్కులను కాపాడే కార్మిక వర్గానికి రాజ్యాధికారాన్ని ఇస్తే సమస్యలు పరిష్కారమవుతాయి అని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. గత 4 ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరబోయిన కుమార స్వామి, పట్టణ కమిటీ సభ్యులు



గడ్డమీద బాలకృష్ణ,కందికొండ రాజు, హన్మకొండ సంజీవ, రుద్రారపు లక్ష్మీ, శాఖ కార్యదర్శిలు ఇప్ప సతీష్,ఎండి ఫరీదా,వజ్జంతి విజయ, బిట్ర స్వప్న,కలకోటి అనిల్, జగన్నాథం కార్తీక్,, , ఉదయగిరి నాగమణి, గణిపాక ఇంద్ర, యాగలక్ష్మి, ఐటిపాముల వెంకన్న, కొండి మల్లన్న,దాసరి నరేష్, ప్రశాంత్, రజిత, చందు లక్ష్మి నారాయణ, ప్రియాంక, గోపి, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

### దుగ్గొండి మండలంలో.....

అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని దుగ్గొండి మండలంలోని గిర్నిబావి గ్రామంలో సిపియం అధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఈసంపెల్లి బాబు పార్టీ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుచ్చకాయల కృష్ణారెడ్డి, చల్లా నరసింహ రెడ్డి, నాచినపల్లి మండల కార్యదర్శి బోళ్ళ సాంబయ్య,సీనియర్ నాయకుడు పుచ్చకాయల చంద్రారెడ్డి, తిమ్మంపేట అక్కపెల్లి సుధాకర్, అడవి రంగాపురం కోడెం రమేష్, లక్ష్మింపూర్ తాళ్ళపెల్లి రవి, రేకంపల్లి కల్వాల సుధీర్, ఇజ్జగిరి కనకమల్లు, వెంకటాపూర్ ఊరటి లింగారెడ్డి, జూలూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మరో సారి ప్రధానిగా మోడిని గెలిపించాలి

### 21వ వార్డు కౌన్సిలర్ బీజేపీ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్ పి జయంత్ లాల్

**పరకాల, నేటిధాత్రి :**
దేశ ప్రధానిగా ముచ్చటగా మూడవ సారి గెలిపించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, పరకాల మున్సిపల్ 21 వ వార్డు కౌన్సిలర్ అర్ పి జయంత్ లాల్ కోరారు. బుధవారం పరకాల పట్టణం లోని 21వ వార్డులో బీజేపి నాయకులలో కలసి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు.కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు సంబందించిన కర పత్రాలను ప్రజలకు అందించి బీజేపీ కి ఓటు వేసి ఎంపీగా అరూరి రమేష్ ను గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా జయంత్ లాల్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, బీఆర్ఎస్ పనైపోయిందన్నారు. ప్రధాని మోదీ పాలనలో



అయోధ్య నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు.మహిళలకు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉంచారన్నారు.మోదీ సర్కార్ 140 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా కరోనా వ్యాక్సిన్ ఇచ్చిందని,ప్రపంచ దేశాలు మోదీ వైపు చూస్తున్నాయని వివరించారు.దేశంలో అభివృద్ధి,సంక్షేమంతో పాటు దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను మోదీ పరిష్కరిస్తూ జాతి గౌరవాన్ని పెంచుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళ మోర్చా పట్టణ అధ్యక్షురాలు వెనిశెట్టి శారద, పోలింగ్ బూత్ అధ్యక్షులు మరాఠీ నర్సింగ రావు,శికరి జితేందర్,సూదమల్ల సాయి కుమార్,వాసు,పాండు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి ఆత్మహత్య

➢క్రెడిట్ కార్డు కలెక్షన్ సిబ్బంది వేదింపులే కారణం? ➢వరంగల్లో విషాదం

**నేటిధాత్రి, వరంగల్ :**
క్రెడిట్ కార్డు, లోన్ యాప్స్ నుంచి లోన్ తీసుకున్న యువకుడు సంస్థ వేధింపులు తాళలేక సూసైడ్ చేసుకున్నాడు. ఈ ఘటన మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కరీమాబాద్ జన్మభూమి జంక్షన్ ప్రాంతానికి చెందిన కమ్మంపాటి విష్ణువర్ధన్ (23) బుధవారం తెల్లవారుజామున ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల వివరాల ప్రకారం, కరీమాబాద్ జన్మభూమి జంక్షన్ ప్రాంతానికి చెందిన కమ్మంపాటి యాకయ్యకు ముగ్గురు కుమారులు ఉన్నారు. అందులో రెండో కుమారుడైన విష్ణువర్ధన్ ఓ ప్రైవేట్ కళాశాలలో ఎంబీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఫైనాన్స్ సంస్థల వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది.



## ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు

➢మేడే వర్ధిల్లాలి ➢సాధించుకున్న పని గంటలను పరిరక్షించు కుందాం

**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండల కేంద్రంలో గల కూడలి వద్ద ఎంసీపీఐ యు, సిపిఐ, తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా హనుమకొండ జిల్లా కార్యదర్శి వంగర సాంబయ్య జెండానుఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ కార్మికులు ఒకవైపు రక్తం చిందించుతుంటే మరోవైపు ఆ రక్తంలో తడచిన చుక్కలతోనే తమ పోరాటానికి చిహ్నంగా ఎర్రజెండా పైకెత్తి ధనికులు భూస్వాములు పెత్తందారులు దోపిడీదారులు గుండెలు పగిలిపోయేలా కార్మికుల ఐక్యత పోరాట రూపమే మేడే అని ప్రతి ఏడాది మే 1న అంతర్జాతీయం జరుపుకునే కార్మికుల దినోత్సవం నాటి కార్మికులు కర్షకులు ఎర్రజెండా వారసుల త్యాగాల ఫలితమేనని అన్నారుశారీరక శ్రమ చేసే కార్మిక వర్గం ఔట్సోర్సింగ్,



కాంట్రాక్ట్, ఉద్యోగ వర్గంఉన్నత విద్యావంతులైన, సాంకేతిక నిపుణులు సాఫ్ట్ వేర్ వంటి ఉద్యోగస్తులుసైతం అధిక సమయం పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ కారణంగా మానసిక ఒత్తిడికి గురై, శ్రమకు తగ్గ ఫలితం వేతనము ప్రతినెల జీతాలు పని గంటల తగ్గింపు 138వ మే డే సందర్భంగా యావత్ సమాజము జీతభత్యాలు సౌకర్యాలు హక్కులు జీవన ప్రమాణాలు ఉద్యోగ భద్రత సాధించుటకు చికాగో విప్లవస్ఫూర్తిని పొంది ప్రజా పోరాటాలు ద్వారా హక్కులు సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంకేశ్వరం ఐలయ్య, ఆడెపు అశోక్, తట్ల రమేష్ ఉస్మాన్, నాలికే రాజ మొగిలి, సూర్య ప్రకాష్, అనిల్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## కడియం కావ్యని భారీ మెజార్టీతో గెలిపిద్దాం

**నడికూడ, నేటిధాత్రి :**
మండలంలోని నర్సక్కపల్లి గ్రామంలో 19,20,21 బూత్ లో వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు నర్సక్క పల్లి గ్రామ ఎంపీటీసీ బుర్ర దీప ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య కి మద్దతుగా వారి విజయమే లక్ష్యంగా భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని నర్సక్కపల్లి గ్రామంలో వివిధ బూతులలో ఉన్న బూత్ సభ్యులతో కలిసి ప్రచారం చేసిన నర్సక్క



పల్లి ఎంపిటిసి బుర్ర దీప. ఈ కార్యక్రమంలో ఆవుల స్వప్న,ముంజ రమ,ఆవుల సరిత,జుక్క జువ్వ లక్ష్మి,తలగంప్ప తేజ,బుర్ర రజిత,జుక్క జువ్వ సుమలత,ఆవుల రమ బూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మతోన్మాద దోపిడి విధానాలకు చరమగీతం పాడాలి

➢ఎంసీపీఐ (యు) మండల కార్యదర్శి దామ సాంబయ్య.
➢మండలంలో ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు..
➢మేడే జెండాలను ఆవిష్కరించిన కార్మికులు, నాయకులు..

**నల్లబెల్లి, నేటిధాత్రి :**
పెరిగిపోతున్న దోపిడీ మతోన్మాద నియంతృత్వ విధానాలకు ప్రత్యామ్నాయం కేవలం ఎర్రజెండానే అని ఆ దిశలో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని ప్రజలు వామపక్ష సామాజిక శక్తులను ఆదరించాలని అప్పుడే అసమానతలు లేని సమాజం సాధ్యమవుతుందని ఎంసిపిఐ(యు) మండల కార్యదర్శి దామ సాంబయ్య అన్నారు.బుదవారం138వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను పురస్కరించుకొని ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ, పార్టీ కార్యాలయం వద్ద ఎర్రజెండాలనా ఆవిష్కరించారు. పెద్ద ఎత్తున కార్మిక ఐక్యతను చాటుతూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదాన్ని పునికిపుచ్చుకొని శ్రమజీవుల శ్రమను దోచుకుని అందరికీ చెందాల్సిన



సంపదను కొంతమంది దక్కించుకొని అసమానతలు కారణమవుతున్న దోపిడీ పాలకులకు పెట్టుబడుదారులకు వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను చేపట్టాలని ఈ క్రమంలో పార్లమెంట్ ఎన్నికల్లో సైతం మతోన్మాదులకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్మికులు కర్షకులు కూలీలు శ్రమకు తగిన ఫలితం పంటలకు గిట్టుబాటు ధర నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలీరేట్ల కోసం ఎర్రజెండా నీడన ఐక్యంగా పోరాడాలని కోరారు. ఆక్రమణ గురవుతున్న ప్రభుత్వ భూముల రక్షణకు నిలువ నీడలేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇండ్లు కనీస అవసరాల కోసం చిత్తశుద్ధితో పోరాడేది కేవలం ఎర్రజెండా అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది కామ గాని దిలీప్, నూనె లింగయ్య, సుదర్శన్, చిన్న, ఐలయ్య, సాల్మన్, స్వప్న, సంపూర్ణ, హమాలీ సంఘం నాయకులు బాబు, సాగర్,తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంక్షేమానికి ప్రభుత్వం కృషి

➢కార్మికులందరికీ మేడే దినోత్సవ శుభాకాంక్షలు
➢కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి



**శాయంపేట, నేటిధాత్రి :**
రాష్ట్రంలో అన్ని వర్గాల కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు.మండల కేంద్రంలో ఐఎన్టీయూసీ మండల అధ్యక్షుడు మారపెల్లి రాజేందర్ ఆధ్వర్యంలో బుధవారం మేడే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బుచ్చిరెడ్డి మాట్లాడుతూ శ్రమదోపిడీని ఎదురించి శ్రమ శక్తి గెలుపొందిన గొప్పదినం మేడే అని అభివర్ణించారు. కార్మికుల చెమట చుక్క ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఫలాలని, సంపద సృష్టికర్తలు కార్మికులే అని అభి ప్రాయపడ్డారు. కార్మికులు లేని ప్రపంచాన్ని ఊహించలేమని అన్నారు. తమ కష్టంతో ప్రగతి పూర్వక సమాజ నిర్మాణానికి చేయూతనిచ్చే శ్రామికుల హక్కులను కాపాడడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో కార్మికులు వివక్షతకు గురయ్యారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్మికులను కాపాడుకుని, వారి సంక్షేమానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం కార్మికులందరికీ మేడే దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి, మారేపల్లి రవీందర్, రఫీ, రాజు, ప్రపంచ రెడ్డి, శంకర్, పైడి తదితరులు పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని

### జిల్లా ఎస్పీ శ్రీ హర్షవర్ధన్, ఐపీఎస్

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలో పనిచేసి మంగళవారం రోజు పదవీ విరమణ పొందుతున్న నలుగురు ఉద్యోగులను జిల్లా ఎస్పీ శ్రీ హర్షవర్ధన్, ఐపీఎస్ సన్మానించారు. ఎస్ఐ, రెహమాన్, 1983 బ్యాచ్లో కానిస్టేబుల్గా ఎంపికై 41 సంవత్సరాల సర్వీస్, వి.వేణు, ఏఎస్ఐ 1984లో బ్యాచ్ కానిస్టేబుల్గా ఎంపికై 40 సంవత్సరాల సర్వీస్, నగేష్ నాథ్, ఏ ఎస్ ఐ 1989 బ్యాచ్లో కానిస్టేబుల్గా ఎంపికై 35 సంవత్సరాల సర్వీస్, నారాయణ రెడ్డి, హెచ్ సి,1991 బ్యాచ్లో కానిస్టేబుల్గా ఎంపికై 33 సంవత్సరాల సర్వీస్ పోలీసు శాఖలో అమూల్యమైన సేవలు అందించి ఈరోజు పదవి విరమణ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ శ్రీ హర్షవర్ధన్ ఐపీఎస్ పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పదవీ విరమణ ప్రతి ఒక ఉద్యోగికి తప్పదని, ఉద్యోగంలో ఉన్నపుడు చేసిన సేవలే ఉద్యోగణాంతరం కూడా వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాయ ని, పదవి విరమణ పొందుతున్న నలుగురు ఉద్యోగులను పోలీసు శాఖలో కానిస్టేబుల్గా, హెడ్ కానిస్టేబుల్గా, ఏ.ఎస్.ఐగా, ఎస్.ఐగా పదోన్నతి పొంది సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించడం మరువమని, పోలీస్ శాఖలో ఎంతో పని ఒత్తిడితో విధులు నిర్వర్తించి, ప్రజా రక్షణ కోసం వీరు పోలీస్ శాఖకు చేసిన సేవలు ఎంతో అభినందనీయమని ఎస్పీ అన్నారు. విధి నిర్వహ ణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి డ్యూటీలు చేసినారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మీకు ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రాములు, డి.సి.ఆర్.బి డి.ఎస్.పి రమణారెడ్డి, ఏవో రుక్మిణి భాయ్, ఎస్.పి సిసి రామ్ రెడ్డి మరియు జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు



**నర్సంపేట, నేటిధాత్రి :**
ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో హమాలీ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని బస్టాప్ సెంటర్ లో ఎర్ర జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ బషీర్,చిట్టి రాములు,భాషబోయిన లక్ష్మయ్య,సాంబయ్య, ఉప్పుల రవి, పైడి,రవి,మధు,రాజు, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## మతోన్మాద దోపిడి విధానాలకు ప్రత్యామ్నాయం ఎర్రజెండానే

➢ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.
➢ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు..
➢మేడే జెండాలను ఆవిష్కరించిన కార్మికులు, నాయకులు..



**నర్సంపేట, నేటిధాత్రి :**
పెరిగిపోతున్న దోపిడీ మతోన్మాద నియంతృత్వ విధానాలకు ప్రత్యామ్నాయం కేవలం ఎర్రజెండానే అని ఆ దిశలో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయా లని ప్రజలు వామపక్ష సామాజిక శక్తుల ను ఆదరించాలని అప్పుడే అసమానతలు లేని సమాజం సాధ్యమవుతుందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు.బుదవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను పురస్క రించుకొని ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో మల్లంపల్లి రోడ్డు జ్యోతి బస్ నగర్, కారల్ మార్క్స్ కాలనీ అంగడి సెంటర్ మున్సిపల్ కార్యాలయం పార్టీ డివిజన్ కార్యాలయం ఓంకార్ భవన్ల వద్ద ఎర్రజెండాలనా ఆవిష్కరించారు. పెద్ద ఎత్తున కార్మిక ఐక్యతను చాటుతూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళు తప్ప అనే నినాదాన్ని పునికిపు చ్చుకొని శ్రమజీవుల శ్రమను దోచు కుని అందరికీ చెందాల్సిన సంపదను కొంతమంది దక్కించుకొని అసమానతలు కారణమవుతున్న దోపిడీ పాలకులకు పెట్టుబడుదారులకు వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను చేపట్టాలని ఈ క్రమంలో పార్లమెంట్ ఎన్నికల్లో సైతం మతోన్మాదులకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్మికులు కర్షకులు కూలీలు శ్రమకు తగిన ఫలితం వంటలు గిట్టుబాటు ధర నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలీరేట్ల కోసం ఎర్రజెండా నీడన ఐక్యంగా పోరాడాలని కోరారు. ఆక్రమణ గురవుతున్న ప్రభుత్వ భూముల రక్షణకు నిలువ నీడలేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇండ్లు కనీస అవసరాల కోసం చిత్తశుద్ధితో పోరాడేది కేవలం ఎర్రజెండా అని అన్నారు. వామపక్ష సామాజిక ఐక్యత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, డివిజన్ పట్టణ నాయకులు ఉప్పుల పద్మ, ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు ఎండి మాసూక్, కుక్కల యాకయ్య, మోటం సురేష్, బండారు మల్లేష్, జన్ను జమున, గణిపాక బిందు, ఈర్ల రాజు, మహమ్మద్ మాశూక్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కార్మిక పక్షపాతి





హైదరాబాద్, నేటిధాత్రి :
తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే తెలంగాణనే లేకుండా చేయాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలంటే రేవంత్ రెడ్డి వల్ల కాదు.. ఆయన జేజమ్మ వల్ల కూడా కాదు అని కేటీఆర్ తేల్చిచెప్పారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మే డే వేడుకల్లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. చెమటబొట్టే చరిత్రకు ఆధారం అని అలిశెట్టి ప్రభాకర్ అన్నారు. శ్రామికులే చరిత్ర నిర్మాతలు.. కార్మికులే సంపద సృష్టికర్తలు.. శ్రమైన జీవన సౌందర్యానికి సమానమైనది ఏది లేదని మహాకవి శ్రీశ్రీ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కార్మికవర్గం నిర్వహించిన పాత్ర ఎనలేనిది. సకల జనుల సమ్మెలో సింగరేణి కార్మికులు జంగ్ సైరన్ చేయడంతో విద్యుత్ ఉత్పత్తి ఆగిపోయింది. వారు తమ సత్తా చాటారు. ఆ తర్వాత ఆర్టీసీ కార్మికులు నిరవధికంగా అండగా నిలిచారు. పబ్లిక్ సెక్టార్‌లో పని చేసే కార్మికులు కూడా తమ విధులను బహిష్కరించి ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు అని కేటీఆర్ గుర్తు చేశారు. అనేక పోరాటాల తర్వాత తెలంగాణ సాధించుకున్నాం. సాధించుకున్న తెలంగాణలో అద్భుతాలు జరిగాయి. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలంటే రేవంత్ రెడ్డి వల్ల కాదు.. ఆయన జేజమ్మ వల్ల కూడా కాదు. చిన్నచితకా పని చేయలేదు. కాళేశ్వరం నిర్మించాం. కాళేశ్వరం నిర్మాణంలో వేలాది మంది కార్మికుల శ్రమ ఉంది. తాజ్‌మహల్‌ను తలదన్నేలా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నిర్మించాం. అందులోనూ మన కార్మికుల శ్రమ ఉంది. అద్భుతమైన యాదాద్రి నిర్మాణంలో వందలాది కార్మికుల శ్రమ ఇమిడి ఉంది. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలంటే కాళేశ్వరం కూల్చేయాలి. యాదాద్రి ఆలయం, సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం, కమాండ్ కంట్రోల్ సెంటర్ వంటి వాటిని కూల్చేయాలని కేటీఆర్ తెలిపారు. వీటన్నింటికి మించి తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే తెలంగాణనే లేకుండా చేయాలి. ఎందుకంటే తెలంగాణ అంటేనే గుర్తొచ్చేది కేసీఆర్. ఇక ఈయన మళ్లా తన పాత బాస్‌తో మాట్లాడుకుని అటుఇటు చేసి కలుపుకుంటే తప్ప కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేసే సత్తా రేవంత్ రెడ్డికి కానీ ఆయన ప్రభుత్వానికి గానీ లేదు. ఆ విషయంలో మనకు రెండో అభిప్రాయం అవసరం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# బీజేపీ రాజ్యాంగా రద్దుకు కుట్ర



జగిత్యాల, నేటిధాత్రి :
దేశంలో రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్ర జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. ఇందుకు సంబంధించిన పూర్తి ఆధారాలు తన దగ్గర ఉన్నాయని సాయంత్రం 4 గంటలకు ప్రెస్ మీట్ పెట్టి చెబుతానని తెలిపారు. దేశంలో బీజేపీ రిజర్వేషన్లు తీసేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. కులగణనకు మోదీ ఒప్పుకోలేదని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ కులగణన చేస్తామని రాహుల్ గాంధీ చెప్పారని తెలిపారు. దేశ సంపదను మోదీ, అదానీ, అంబానీలకు దోచి పెట్టారని ఆరోపించారు. కోరుట్లలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జనజాతర సభలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు కాంగ్రెస్ న్యాయం చేయాలని చూస్తుందని తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చేందుకే బీజేపీ 400 వందల సీట్లు అంటుందని ఆరోపించారు. ప్రశ్నించినందుకు తనపై మోదీ అమిత్ షా కుట్ర చేశారని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర హోం శాఖ తనపై కేసు పెట్టిందని తెలిపారు. ఈడీ, సీబీఐతో పాటు ఢిల్లీ పోలీసులు తమని భయపెట్టాలని చూస్తున్నారని, గతంలో కేసీఆర్ నూ ఇలాగే భయపడితే జనం బుద్ది చెప్పారని అన్నారు. ఢిల్లీలో పోలీసులు, సీబీఐ ఉండొచ్చని తన దగ్గర 4 కోట్ల మంది ప్రజలు ఉన్నారని తెలిపారు. తనను అరెస్టు చేయడానికి మీకు పీఎం పదవి ఇచ్చారా అని ప్రశ్నించారు. మొదటిసారి సీఎం అయ్యాను పీఎంకు గౌరవం ఇస్తానని వెల్లడించారు. మెట్రో రైలు, మూసీ ప్రక్షాలనకు నిధులు ఇవ్వండని అడిగితే అణా పైసా ఇవ్వలేదని, హైదరాబాద్‌కు కృష్ణా జలాలు అదనంగా అడిగితే ఇయ్యలేదని విమర్శించారు. పార్లమెంట్ లో మోదీ తెలంగాణను అవమానించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రజల అండతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలు గతం కంటే భిన్నమ న్నారు. ఇవి ఆషామాషీ ఎన్నికలు కావని అన్నారు. ప్రజలపై స్వారీ చేసేందుకు బిజెపి రెడీగా ఉందని హెచ్చరించారు. రిజర్వేషన్లు రద్దు చేయాలని భాజపా, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో 400 స్థానాల్లో గెలవాలని భాజపా చూస్తోం దని.. తద్వారా దేశాన్ని అమ్మేయాలని భావిస్తోందని వ్యాఖ్యానించారు. బలహీన వర్గాలకు దక్కాల్సిన అవకా శాలు, నిధులు రాలేదు. మైనార్టీలకు 4 శాతం రిజర్వేష న్లు కాంగ్రెస్ ఇచ్చింది. రిజర్వేషన్లు రద్దు చేస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఎటు వెళ్లాలి. ఈ అంశంపై నేను ప్రశ్నిం చా. మోదీ, అమిత్‌షా నాపై పగబట్టి దిల్లీలో కేసు పెట్టారు. ఈడీ, సీబీఐ, ఐటీతోనే కాదు.. దిల్లీ పోలీసుల తో భయపెట్టాలని చూస్తున్నారు. కేసులకు రేవంత్ భయపడడు. చర్లపల్లి జైలుకు కేసీఆర్ పంపితే తిరగబడి కొట్లాడాం. మీ దగ్గర సీబీఐ, ఈడీ, పోలీసులు ఉండొచ్చు.. నా వెంట 4 కోట్ల తెలంగాణ ప్రజలున్నారు. మోదీ గుజరాత్ వ్యక్తిలా వచ్చి మనల్ని తిట్టారు.. శపిం చారు. ఐదు రోజుల్లో ఇస్తామన్న పసుపు బోర్డు ఐదేళ్ల యినా ఇవ్వలేదు. 20 ఏళ్ల నుంచి ఎన్నో ఆటుపోట్లు చూశా. గుజరాత్ నుంచి వచ్చి తెలంగాణలో పెత్తనం చేద్దామనుకుంటున్నారు. తెలంగాణ పౌరుషానికి, గుజరాత్ ఆధిపత్యానికి మధ్య ఈ ఎన్నికల్లో పోటీ జరుగుతోందని అన్నారు.. ప్రెస్ మీట్ పెట్టి భాజపా కుట్రలు బయటపెడతా. రాజ్యాంగాన్ని ఎలా మార్చాలని చూస్తోందో వివరిస్తా. రాజ్యాంగం మార్పు అంశాన్ని రాష్ట్రపతి ప్రసంగంలోనే చేర్చారు. దీనికి సంబంధించిన అన్ని వివరాలు వెల్లడిస్తా. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కొనసాగించాలని చెప్పినందుకు నాపై కేసా గుజరాత్ నుంచి వచ్చి నా రాష్ట్ర నడిగడ్డపై నిలబడి సీఎంను బెదిరిస్తారా? మోదీ భయపెడితే బెదరడానికి ఇక్కడెవరూ లేరు అని రేవంత్ అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఢిల్లీ పోలీసులు రెండు రోజుల క్రితం సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. కేంద్రమంత్రి అమిత్ షా డీప్ ఫేక్ వీడియో కేసులో భాగంగా సీఎం రేవంత్‌కు సమన్లు జారీ చేశారు. మే 1వ తేదీన హాజరుకావాల్సిందిగా ఢిల్లీ పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే ఈ విషయంపై రేవంత్‌రెడ్డి మరోసారి మోదీ ప్రభుత్వానికి గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఢిల్లీ పోలీసులతో తనను భయపెడుతున్నారని రేవంత్ మండిపడ్డారు. మాజీ సీఎం కేసీఆర్ గతంలో కేసులు పెట్టినా తాను లొంగలేదని.. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి లొంగబోనని స్పష్టం చేశారు. కేసీఆర్ జైలుకు పంపినా భయ పడలేదని అన్నారు. మోదీ కనుసన్నల్లో ఈడీ, సీబీఐ ఉండొచ్చని.. కానీ తనకు నాలుగు కోట్ల ప్రజల ఆశీస్సులు ఉన్నాయన్నారు. తమ ఐటీఐఆర్, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ రద్దు చేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ముక్తా భారత్ అంటే తెలంగాణను అవమానించడమేనని చెప్పారు. బీజేపీ బండారం త్వరలోనే బయట పెడుతానని హెచ్చరించారు. ఎన్నికల్లో జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో ఎంపిగా గెలిపించాలని కోరారు. జనజాతర సభలో మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, కరీంనగర్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

# కడియం శ్రీహరి, తెల్లం బాలరాజులకు హైకోర్టు నోటీసులు

హైదరాబాద్, నేటిధాత్రి :
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా గెలిచి.. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దీనికి కౌంటర్ దాఖలు చేయాలని వారిని హైకోర్టు ఆదేశించింది. మరోవైపు హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వారిపై అనర్హత పిటిషన్‌ను ప్రభుత్వం తరపు న్యాయవాది స్పీకర్ కార్యాలయానికి అందజేశారు. ఈ నోటీసుల వ్యవహారంతో తెలంగాణ రాజకీయాల్లో కలకలం మొదలైంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి.. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులపై అనర్హత వేయాలంటూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు కె.పి. వివేకానంద హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ క్రమంలో వారిద్దరికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జూన్ 5వ తేదీకి వాయిదా వేసింది. గతేడాది నవంబర్ చివరిలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారాన్ని కట్టబెట్టారు. దాంతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో పలువురు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరారు. అయితే వరంగల్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్య పేరును ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. కానీ తాను బీఆర్ఎస్ తరపున ఎన్నికల బరిలో నిలబడడం లేదంటూ.. అందుకు కారణాలు వివరిస్తూ.. కేసీఆర్‌కు ఆమె లేఖ రాసింది. అనంతరం కడియం శ్రీహరితోపాటు ఆయన కుమార్తె కావ్య బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి.. రేవంత్ రెడ్డి సమక్షంలో మూడు రంగుల కండువా కప్పుకున్నారు. ఇక వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కడియం కావ్య పేరును ఆ పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. మరోవైపు భద్రాచలం నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన తెల్లం వెంకట్రావు సైతం ఆ పార్టీ రాజీనామా చేసి.. కాంగ్రెస్ పార్టీలో చేరారు. నేపథ్యంలో ఓ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థులుగా గెలిచి.. మరో పార్టీలోకి వెళ్లడంతో.. వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాష్ట్ర విభజన వేళ... అంటే 2014 ఎన్నికల్లో నాటి టీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో కేసీఆర్ అధికారాన్ని చేపట్టారు. ఆ క్రమంలో ఆయన చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో పలు పార్టీల నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను సైతం తన కారు పార్టీలోకి తీసుకోవడం గమనార్హం.

## నల్లగొండలో ఎగిరేది
# గులాబీ జెండానే

సూర్యాపేట, నేటిధాత్రి :
ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు లోక్‌సభ స్థానాల్లో ఎగిరేది గులాబీ జెండానే అని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సూర్యాపేట నియోజకవర్గంలోని చివ్వెంల మండలం పాచ్యా నాయక్ తండాలో నల్లగొండ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి మద్దతుగా గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. నల్లగొండ, భువనగిరిలో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం తథ్యం అన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలకు మోసపో యని ప్రజలు వాపోతున్నారు. కేసీఆర్‌ను వదులుకొని తప్పు చేశామనే భావన ప్రజల్లో ఉందని తెలిపారు. కొత్త పథకాలు ఇవ్వక పోగా కేసీఆర్ ఇచ్చినవి కొనసాగిం చలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ అని విమర్శించారు. ప్రజలకు ఉపయోగపడే పనులు పక్కన పెట్టి ప్రజలకు సంబంధం లేని అంశాలతో కాంగ్రెస్, బీజేపీ నాటకాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను విస్మరించిన హస్తం పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కుమారి బాబు నాయక్, జడ్పీటీసీ సంజీవ నాయక్, పార్టీ అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి, సీనియర్ నాయకులు రౌతు నరసింహారావు, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఉట్కూరి సైదులు, సత్యం, గోవిందరెడ్డి, బాలాజీ నాయక్, అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గూడూరు లెనిన్





పాలకుర్తి, నేటిధాత్రి :
పాలకుర్తి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ కు అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత, ఉన్నత విద్యావంతుడు గూడూరు లెనిన్ ను మండలంలోని 25 మంది జర్నలిస్టులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి గా మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ చెరిపెల్లి అశోక్, గౌరవ అధ్యక్షులుగా మాసంపెల్లి నాగయ్య లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు గూడూరు లెనిన్ మాట్లాడుతూ చిన్నా పెద్దా అనే పక్షపాతం లేకుండా ప్రతి ఒక్క జర్నలిస్టుతో సమభావం పాటిస్తూ జర్నలిస్టు ల సమస్యల సాధనకై కృషి చేస్తూ ప్రెస్ క్లబ్ అభివృద్ధి పాటుపడతానని తన ఎన్నికకు సహకరించిన జర్నలిస్టు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యక్షులుగా బండిపెల్లి మధు, గాదెపాక కిరణ్, సహాయం కార్యదర్శిగా గజ్జి సంతోష్, కోశాధికారిగా కొత్తకొండ వాసు, కమిటీ సభ్యులుగా మారోజు భాస్కరా ఛారి, కమ్మగాని వెంకటేశ్వర్లు, తూటి పరశరాములు, కోతి సుధాకర్, వన్నాల ధనుంజయ, అబ్బోజు యాకస్వామి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కమ్మగాని నాగన్న, గుమ్మడి రాజుల సాంబయ్య పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

మెదక్, నేటిధాత్రి :
రైతు సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు అమలు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిందన్నారు. గొల్ల కుర్మల అభివృద్ధికి సీఎం కేసీఆర్ గొర్రె లు పంపిణీ చేశారన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగు నీరు సరఫరా చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రాజెక్టులు నిర్మించారని వివరించారు. తాను ఎంపూఇగా కష్టపడి గత నాలుగేళ్లలో అనేక కార్యక్రమాలు చేశానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్దిని అడుకుంటున్న కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ప్రజలను మోసం చేసి గెలిచిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 2009 ఎన్నికల్లో తండాలను గ్రామ పంచాయతీలుగా చేస్తామని ప్రకటించి ఎందుకు చేయలేదన్నారు. ఎన్నికల్లో సీఎం కేసీఆర్ హామీ ఇవ్వకున్నా గిరిజన తండాలను గ్రామా పంచాయతీలుగా ఏర్పాటు చేశారన్నారు. కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి బంగారు తెలంగాణ సాధన కోసం కృషి చేశారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు 12 సీట్లు రావడం ఖాయమన్నారు. గోదావరి నీటిని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మల్లన్న సాగర్ లో నింపి అక్కడి నుంచి సింగూర్ ప్రాజెక్టులో తరలించి జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ రైతులకు సాగునీరు అందించే ప్రణాళిక ఉందన్నారు.

# సంక్షేమ కార్యక్రమాలకు డబ్బులు ఏవీ

హైదరాబాద్, నేటిధాత్రి :
రాష్ట్ర ప్రభుత్వం వద్ద అప్పులే తప్ప.. సంక్షేమ పథకాల కోసం నిధులు లేవని, లంకెబిందెలు ఉన్నాయని వస్తే.. ఖాళీ ఖజానా కనిపిస్తోందని రేవంత్‌రెడ్డి ఎన్నో మీటింగుల్లో గోడు వెళ్లబోసుకున్నది నిజం కాదా అని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ గుర్తు చేశారు. రైతులకు రుణమాఫీ చేస్తామని హామీలు గుప్పించి వారి ఓట్లను దండుకున్న కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక ఆ విషయాన్ని మరిచిపోయిందని ఆరోపించారు. మద్యం నుంచి వచ్చే ఆదాయం తప్పా రాష్ట్ర ప్రభుత్వానికి మరో ఆదాయం మార్గం లేదన్నారు. దీనిని బట్టి రాష్ట్ర ప్రభుత్వం ఏ రకమైన హామీలను నెరవేర్చలేదని అర్థమవుతోందన్నారు. బుధవారం బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో హస్మత్‌పేట్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన రైతు సంఘాల నాయకులు, కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ.. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలు తనకు తెలుసని, తనను ఎంపీగా గెలిపిస్తే సమస్యలను నేరుగా మోదీకి విశదీకరించే చనువు తనకు ఉందన్నారు. దేశ ప్రజల విశ్వాసం, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడే బీజేపీకి మరోసారి అధికారం అందించేలా ప్రజలు సహకరించాలని ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. అనంతరం కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాప్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఈటల మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చారని, గడిచిన నాలుగు నెలల్లో ఉచిత బస్సు ప్రయాణం మినహా మిగతా ఏ హామీనీ నెరవేర్చలేకపోయారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు 2,500, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల పింఛను ఇవ్వలేకపోయారని ఈటల పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని బీజేపీ పాలనలో అభివృద్ధి, సంక్షేమంతో దేశానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారన్నారు.
అంతకు ముందు ఎల్బీ నగర్‌లో కార్యక్రమాలు పూర్తి చేసుకుని మెట్రోరైల్లో కేపీహెచ్‌బీ వరకూ ప్రయాణించారు. కార్యక్రమంలో నియోజకవ్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, కన్వీనర్ శ్రీకర్‌రావు, కార్పొరేటర్ మహేందర్, నాయకులు యంజాల పద్మయ్య, వడ్డేపల్లి రాజేశ్వర రావు, ప్రితంరెడ్డి, సందీప్ మిశ్రా, సురేందర్‌రెడ్డి, షాజహాన్, విశ్వేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై
# ఈసీకి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ పార్టీ



హైదరాబాద్, నేటిధాత్రి :
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ ఈసీకి ఫిర్యాదు చేసింది. ఓయూ హాస్టల్స్ చీఫ్ వార్డెన్ సర్క్యులర్‌ను ఫోర్జరీ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంపై రేవంత్ రెడ్డిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు బీఆర్ఎస్ పార్టీ పేర్కొంది. సీఎం రేవంత్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఈసీకి విజ్ఞప్తి చేసింది.

### అసలేం జరిగిందంటే..?

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఓయూలో నీటి కొరత, కరెంట్ కోత అంశాన్ని సోమవారం ఎక్స్ వేదికగా పోస్టు చేయడం, అది వైరల్‌గా మారడం.. డిప్యూటీ సీఎంసహా వివిధ శాఖల అధికారులు దిద్దుబాటు చర్యలకు దిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి కూడా దీనిపై స్పందించి 'ఫేక్'లో కాలేసినట్టుగా తెలుస్తున్నది. ప్రతి సంవత్సరం వర్సిటీ హాస్టళ్లు, మెస్‌లకు సెలవులు ప్రకటించడం సాధారణమేనని, నిరుడు కూడా కరెంటు కోతలు, నీటి కొరత ఉన్నట్టుగా పాత నోటీసును జత చేస్తూ ట్వీట్ చేశారు. దీనిపై ఓయూ విద్యార్థి నాయకుడు నాగేందర్‌రావు కొడాటి ఎక్స్ వేదికగా స్పందించాడు. అది ఫేక్ నోటీస్ అంటూ మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి, ఫేక్ నోటీసు ఎలా పోస్టు చేస్తారంటూ అసలు నోటీసు ఇది అంటూ పాత నోటీసును జత చేశారు. సీఎం పోస్టు చేసిన నోటీసులో ఈ ఏడాది మాదిరిగానే కరెంటు కోతలు, నీటి కొరత ఉన్నదని అందులో పేర్కొనగా%ౌ% నాగేందర్‌రావు పోస్టు చేసిన నోటీసులో కేవలం ఒక నెల సమ్మర్ సెలవులు ఇస్తున్నట్టుగానే ఉన్నది. ఈ ట్వీట్ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వైరల్ అయింది.

# సికింద్రాబాద్‌లో బంపర్ మెజార్టీ

హైదరాబాద్, నేటిధాత్రి :
సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి రెండు లక్షల ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనపై నమ్మకంతో సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టారని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సికింద్రాబాద్‌లో గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తానన్నారు. మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తన గెలుపునకు దోహదపడతాయని అన్నారు. దానం బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా బాకారం బొమ్మల గుడిలో పూజలు చేసి జీపుయాత్ర చేస్తూ పలు బస్తీల్లో ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. రిసాలగడ్డ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ.. మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్‌ల మోసపూరిత మాటలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలు, హక్కుల కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి అత్యధిక ఓట్లు దానంకు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని సూచించారు. ప్రచారంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎం. అరవింద్‌కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ఆర్. కల్పనా యాదవ్, వాజిద్ హుస్సేన్, రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ జుహెర్ హుస్సేన్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జిలు కె. గౌరీశంకర్, పొన్నాడ సుబ్రహ్మణ్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బుధవారం సతన్‌నగర్ డివిజన్‌లో ఆయన ప్రచారం నిర్వహించారు. సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ విజయం ఖాయమని, రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలపై ప్రజలు సంతోషంగా ఉన్నారని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. మతతత్వ బీజేపీ, అవినీతి బీఆర్ఎస్ పాలనలో ప్రజలు అవస్థలు పడ్డారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు. 10 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ హయాంలో పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని, నిరుద్యోగం గతంలో ఎప్పుడూ లేనంతగా పెరిగిందన్నారు. రైతుల ఆదాయం డబుల్ చేస్తానన్న బీజేపీ రైతు చట్టాలు తీసుకువచ్చి వారిని మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సనత్‌నగర్ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ, డాక్టర్ రవీందర్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు నరేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బీఆర్ఎస్‌లో ఉండగా కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు కూడా ఇప్పించుకోలేకపోయాననిదానం నాగేందర్ అన్నారు. ఫిలింనగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావు ఆధ్వర్యంలో పలు బస్తీలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, దీపా, గోపాల్‌నాయక్‌తో పాటు సుమారు మూడు వందల మంది దానం సమక్షంలో బుధవారం కాంగ్రెస్ లో చేరారు. వారందరికి కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌లో ఉండగా స్వేచ్ఛ కోల్పోయినట్టు చెప్పారు. ఏడున్నర సంవత్సరాల వ్యవధిలో కేసీఆర్‌ను కలిసింది ఐదుసార్లు మాత్రమేనని, కేటీఆర్‌ను కలిసింది కూడా తక్కువేనని తెలిపారు. కార్యకర్తలకు పార్టీ పదవులు కూడా ఇప్పించలేని పరిస్థితులు ఎదుర్కొన్నట్టు వివరించారు. కాంగ్రెస్?లో చేరిన తర్వాత స్వేచ్ఛ లభించిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని, కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకే తాను పార్టీలో చేరినట్టు చెప్పారు. ఢిల్లీలో సోనియాగాంధీ కార్యాలయం నుంచి ఆదేశాలు అందడంతో ఎంపీగా పోటీ చేస్తున్నట్టు తెలిపారు. కష్టపడే వారికి గుర్తింపు ఇచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావుకు కార్పొరేషన్ లేదా ఎమ్మెల్సీ పదవి ఇప్పించనున్నట్టు ప్రకటించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఎక్కడకు వెళ్లినా తనకు ఆదరణ లభిస్తుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధిస్తానని దానం ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణలో నిప్పుల వాన..!

హైదరాబాద్, నేటిధాత్రి :
తెలంగాణలో భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ఉదయం నుంచే ఎండలు మండుతుండడంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి పెరుగుతున్నాయి. పెరుగుతున్న ఎండలకు తోడు వడగాలులు వీస్తుండడంతో ఇండ్ల నుంచి బయటకు వచ్చేందుకు జనం జంకుతున్నారు. బుధవారం జగిత్యాల జిల్లా జైనాలో 46.2, నల్గొండ జిల్లా మాడుగులపల్లిలో 46.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.
అల్లీపూర్ (జగిత్యాల) 46.1, కొత్తగట్టు (కరీంనగర్) 46, కోల్వాయి (జగిత్యాల) 46, వీణవంక 46, దూల్‌మిట్ట (సిద్దిపేట) 45.9, వెల్గటూరు (జగిత్యాల) 45.9, తెల్దేవరపల్లె 45.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు టీఎస్‌డీపీఎస్ వివరించింది. ఇదిలా ఉండగా.. రాగల ఐదురోజుల పాటు రాష్టంలో వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 2న కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్,

### జగిత్యాల జిల్లాలో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రత



వనపర్తి జిల్లాల్లో దీర్ఘకాల వడగాలులు వీస్తాయని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను ప్రకటించింది.
3న నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, హన్మకొండ, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక వడగాలులు వీస్తాయని పేర్కొంది. 4న ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వడగాలులు వీస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

# పాలమూరు వినాశనానికి కాంగ్రెస్ పార్టీ కంకణం

♦ పాలమూరు ఆడపడుచును కించపరిచే హక్కు రేవంత్ రెడ్డికి లేదు.
♦ ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదు.
♦ పాలమూరు బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ.



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
మేకప్ రాణి అని తనను సంబోధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడారని ఆయన చేసిన వ్యాఖ్యలపై ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేస్తానని మహబూబ్ నగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డి కె అరుణ ఆమె స్వగృహంలో మీడియా సమావేశంలో వెల్లడించారు. ఎంపీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా భార్య పిల్లలు ఉన్నారని వారు కూడా మోకాలకు పౌడర్ వేసుకుంటారని అలాంటప్పుడు తాను పౌడర్ వేసుకుంటేనే ఈ విధంగా కించపరిచేలా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ఆమె ప్రశ్నించారు. మహిళలు అంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డికి ఎలాంటి గౌరవ మర్యాదలు లేవని, అందువల్లే వారు తనను వ్యక్తిగతంగా దూషిస్తూ పాలమూరు మహిళలను కించపరుస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు పార్లమెంటు ఎన్నికల్లో తన గెలుపు తథ్యమని తెలిపోవడంతో వారిలో నిరాశ నిస్పృహలు నెలకొన్నాయని అన్నారు. అందువల్లే వారు తనకు లభిస్తున్న జనాదరణను చూసి ఓర్వలేక తనపై లేనిపోని నిరాధార ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తాను హత్యా రాజకీయాలను ప్రోత్సహించానని వారు ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు.కాంగ్రెస్ పార్టీ వారు సహాయం చేయలేకున్నా ఆ పార్టీ వారికి సహాయం చేసిన ఘనత తనదని, జిల్లాలోని అనేక సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా కృషి చేసింది తానని, తాగునీటి, సాగునీటి వాటా సాధన కోసం పోరాటం చేసిన ఘనత కూడా తనదేనని,అలాంటి తనపై ఆరోపణలు చేయడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు.వారు చేసిన నిరాధారణ ఆరోపణలకు కూడా ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తానని ఆమె హెచ్చరించారు. రిజర్వేషన్ల విషయంలో కూడా సోషల్ మీడియా లో వారు ఫేక్ ప్రచారం చేస్తూ బిజెపిని దెబ్బతీయాలని ప్రయత్నించారని ఆమె విమర్శించారు. వీటన్నింటిపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తానని ఆమె హెచ్చరించారు. పాలమూరు వినాశనానికి వారు కంకణం కట్టుకున్నారని అందువల్లే దుష్ప్రచారాలకు పూనుకుంటున్నారని అన్నారు.ఒక ముఖ్యమంత్రి సతీమణి కూడా ఆడదే కదా అని ఆడపిల్లలు తనకు లేరా అని వాళ్లు కూడా మేకప్ రాణి లు కాదా అని అన్నారు.

# కార్మిక చట్టాల సవరణ ఉపసంహరించుకోవాలి

▶▶ బీఅర్టియు ఘనంగా మేడే వేడుకలు.




**నర్సంపేట, నేటిధాత్రి:** కేంద్రంలో చేసిన కార్మిక చట్టాల సవరణ ఉపసంహరిం చుకోవాలని బీఅర్టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బీఅర్టియు) ఆధ్వర్యంలో అనుబంధ సంఘాలైన హమాలీ యూనియన్, ఆటో, రిక్షా కార్మిక సంఘం, ప్రైవేట్ స్కూల్ డ్రైవర్స్ యూనియన్, ఆల్ షాప్ గుమస్తాలు, ఐస్ క్రీమ్ వర్కర్ల యూనియన్ ల ఆధ్వర్యంలో మేడే జెండాలు ఎగరవేసి ఘనంగా ఉత్సవాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఅర్టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు మాట్లాడుతూ ఎన్నో త్యాగాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు పెట్టుబడుదారులకు అనుకూలంగా ఉండే విధంగా చట్టాలను రూపకల్పన చేస్తుందని దుయ్యబట్టారు. ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచుతూ, కనీస వేతన చట్టాన్ని సవరిస్తూ కార్మిక హక్కులకు రక్షణ కవచంగా ఉన్న కార్మిక చట్టాలను మార్చడం మూర?త్వమని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కార్మిక వర్గం ఐక్యమై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షుడు వడిచర్ల శ్రీనివాస్, దాడువాయి యూనియన్ రాష్ట్ర నాయకులు పెరమాండ్ల రవి, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాదాసి నర్సింగరావు, సమ్మయ్య రిక్షా యూనియన్ గౌరవాధ్యక్షుడు మేడిద శ్రీనివాస్, మేడే ఉత్సవాల అధ్యక్షుడు సాంబమూర్తి, నాయకులు గాండ్ల రాములు, అనిల్, అల్వాల రాజు, బొచ్చు భాస్కర్, గజ్జల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి మే డే వర్ధిల్లాలి

➤ మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్



**కొల్చారం, (మెదక్) నేటిధాత్రి:**
ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ని పురస్కరించుకొని ఈ సందర్భంగా తాపీ కార్మికులకు మరియు ఇండస్ట్రీ పారిశుద్ధ కార్మికులకు ప్రతి కూలి పని చేసే కార్మికునికి అందరికీ సోదరులకు సోదరీమణులకు మే డే శుభాకాంక్షలు తెలిపిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుడ్డ భాగ్యరాజ్. కష్టాన్ని నమ్మి శ్రమించే ప్రతి కార్మికుడు అందరితో ఐక్యమత్యం తో కలిసికట్టుగా ముందుకు సాగాలని, ఎండలు తీవ్రంగా ఉండడం వల్ల కార్మిక సోదరులు డీ హైడ్రెషన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్మిక సోదరులు మే డే శుభాకాంక్షలు.

# ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు



**రామడుగు, నేటిధాత్రి:**
పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ కి మద్దతుగా బిఆర్ఎస్ నాయకులు ఉపాధి హామీ కూలీలను కలిసి కారు గుర్తుపై ఓటు వేసి వినోద్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగినది. అనంతరం ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున ఉపాధి హామీ కూలీలకు చల్ల ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాసరి రాజేందర్ రెడ్డి, పూడూరి మల్లేశం, వేల్పుల హరికృష్ణ, సుద్దాల మల్లేశం, రేణికుంట అశోక్, పురాణం రమేష్, సిరిపురం సురేష్, కత్తెరపాక మధు, లింగంపల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో గోమాస కోసం బిజెపి కార్యకర్తల ఎదురుచూపులు ?!!

➤ ఇరు పార్టీల నాయకులు ప్రచారంలో పెంచిన దూకుడు !!
➤ బిజెపిలో మాత్రం నాయకుని కోసం ఎదురు చూస్తున్న కార్యకర్తలు,అభిమానులు!!



**ధర్మపురి, నేటిధాత్రి:**
పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ధర్మపురిలో గోమాస కోసం బిజెపి కార్యకర్తలు,అభిమానులు ఎదురు చూస్తున్నారు ఇరు పార్టీల నాయకులు ప్రచారంలో దూకుడు పెంచిన ,నాయకులు వచ్చి వెళ్తున్న బిజెపిలో మాత్రం నాయకుని కోసం కార్యకర్తలు,అభిమానులు ఎదురు చూస్తున్నారు, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో, దేశమంతా ఒకవైపు మోడీ చరిష్మా వీస్తున్న తరుణంలో, ఇరువర్గాల పార్టీల నాయకులు కార్యకర్తలు, ఎవరికి వారి ప్రచార సభల్లో ఉపన్యాసాలతో దూకుడు పెంచుతున్నారు కాగా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ధర్మపురి నియోజకవర్గంలో మాత్రం అక్కడక్కడ గ్రామాలలో కార్య కర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నియోజకవర్గంలో మాత్రం పార్టీ బి ఫాం అందుకున్న నాటి నుండి నామినేషన్ పర్వం ముగిసి,ప్రచారం ప్రారంబించిన తర్వాత బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కొరకు ఎదురుచూస్తున్నామని అభిమానులు ,కార్యకర్తలు చెపుతున్నారు,ఒకవైపు కాంగ్రెస్ మరో వైపు బీఆర్ఎస్ నాయకులు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచుతుంటే మరోవైపు మా బీజేపీ నాయకుడు నియోజక వర్గానికి ఒక్క సారి వచ్చి వెళితే నియోజకవర్గంలో మరింత ఉత్సాహంగా మేము కూడా దూకుడు పెంచుతామని, ఎన్నికలు దగ్గర పడుతున్నా కొద్ది ,మరింత ఉత్సాహంగా ప్రచారం చేయ వలసి ఉ ందని,ఇప్పటికే కార్యకర్తలు గ్రామస్థాయిలో తమకు తోచిన విధంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అయినా పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ నియోజక వర్గానికి ఒక్కసారి వచ్చి వెళ్తే , మోడీ చరిష్మా దేశమంతా వీస్తున్న ఈ క్రమంలో పార్టీ సమీకరణాలు మారి బిజెపి అభ్యర్థి వైపు గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని కార్యకర్తలు అభిమానులు అభిప్రాయ పడుతున్నారు,

# లిఐబి తాండూర్ లో ఘనంగా మేడే ఉత్సవాలులి



**మంచిర్యాల, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా తాండూర్ ఐబి మండల కేంద్రంలో 138వ మేడే ఉత్సవాలను భగత్ సింగ్ భవన్ ముందు ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా సిపిఐ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ కార్మిక సోదరుల త్యాగానికి గుర్తుగా ఎగిరేసే ఎర్రజెండాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి కోండు బానేష్, మాట్లాడుతూ అనాడు చికాగో నగరంలో ఎగసిన పోరు జెండా ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని ఉద్యమ నేత కార్ల్ మార్క్స్ ఇచ్చిన నినాదం ప్రపంచ కార్మికులను ఉత్తేజపరిచి పోరాటంలోకి మరింత ఉత్సాహంగా ముందుకు నడిపించిందని,1886 కు ముందు ప్రపంచ వ్యాప్తంగా 18 గంటలు,16 గంటలు పనిచేసే విధానాలు అమల్లో ఉండేవని, యజమానులు కార్మికుల శ్రమలను దోచుకునేవారని అన్నారు.ఈ దోపిడీ విధానం పోవాలంటూ ప్రపంచ కార్మికులు అన్ని దేశాల్లో పోరాటాలు మొదలుపెట్టారని, అమెరికా దేశంలో షికాగో నగరంలోని గనులలో ,కారా?నాల్లో పనిచేసే కార్మికులు తమకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలంటూ ధర్నాలు, సమ్మెలు మొదలుపెట్టారని, ఈ నేపథ్యంలో అక్కడి యజమానులు భూస్వాములు కలసి కార్మికులను పనికి తగిన వేతనం ఇవ్వకుండా వారిని పొట్టన పెట్టుకున్నారని, వందలాదిమంది కార్మికులను అక్కడి భూస్వాములు చంపివేశారని, ఆ రక్తపు మడుగులోంచి కార్మికులలో ఒకరు రక్తంతో తడిసిన తన చేతి రుమాలును తీసి కార్మిక జెండాగా పైకి ఎగరవేశారని, ఆనాటి నుండి మే 1ని ప్రపంచ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నారని తెలిపారు. అనేక మంది తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి శ్రమకు దోపిడికి మధ్య జరిగిన పోరులో విజయం సాధించారని, 1886 మే1 నుంచి ఎనిమిది గంటల పని విధానం అమల్లోకి వచ్చిందని మేడే రోజు అంటేనే కార్మికుల పండుగని, అన్ని వర్గాల కార్మికులు ఎంతో ఆనందంగా సంతోషంగా మేడే ఉత్సవాలను జరుపుకుంటారని, కార్మిక ఉద్యమంలో కార్మికుల హక్కులను నెరవేర్చేకునే క్రమంలో ప్రాణాలను కోల్పోయిన మన కార్మిక వీరులను తలుచుకొని వారి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, వారు చూపిన ఉద్యమ బాటలో ముందుకు సాగాలని, మన హక్కుల కోసం ఎంత కష్టమైనా పోరాడాలని, అందరం కలిసి ఐక్యమత్యంతో కూడి ఉండాలని తెలియజేశారు. అనంతరం కార్మికులందరూ పరస్పరం ఒకరికి ఒకరు మేడే శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గోలేటి బ్రాంచి ఏఐటియుసి ఉపాధ్యక్షుడు బయ్యా మొగిలి,మాదారం టౌన్ సిపిఐ కార్యదర్శి పట్టి శంకర్,మాదారం త్రీ ఇంక్లైన్ గ్రామ సిపిఐ కార్యదర్శి వాసాల నాగరాజు,తాండూర్ సిపిఐ గ్రామ కార్యదర్శి ఇందారపు రాజేష్,అచ్చులాపూర్ సిపిఐ గ్రామ కార్యదర్శి కొడిపాక భాస్కర్,మాదారం టౌన్ సహాయ కార్యదర్శి మలిశెట్టి సత్యనారాయణ, పెటేటి కృష్ణమోహన్, సముద్రాల ఆనంద్, కరవేనా కల, పుప్పాల అంజయ్య, షరీఫ్, కార్మిక సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే దినోత్సవ వేడుకలు



**భూపాలపల్లి, నేటిధాత్రి:**
భూపాలపల్లి పట్టణంలోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయం ఆవరణలో ( టి ఎస్ యు ఎస్ ) నాయకులు నామాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీనియర్ కార్మికుడు వెంకటేష్ 138 వ మేడే : జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడుతూ 138వ ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే చికాగో అమర్లు చిందించిన రక్తంతో ఎరుపెక్కిన ఎర్రజెండాను మరిస్తూ వారి త్యాగాలను గుర్తు చేస్తూ గ్లోబలైజేషన్ యాంత్రికరణకు ప్రైవేటీకరణ పెట్టుబడిదారీ వర్గం కార్మిక వర్గానికి అసంఘటిత కార్మిక వర్గం శ్రమకు తగ్గ ఫలితాలు ఇవ్వడం లేదని దానికి కార్మిక కర్షకులు ఉద్యమాలు చేయుటకు ముందుండాలని పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో టి ఎస్ యు ఎస్ నాయకులు . కాసర్ల ప్రసాద్ రెడ్డి దాసరి జనార్ధన్ యుగేందర్ ఈ శ్రీధర్ కలకోటి లింగయ్య
పాష సతీష్ పాల్గొన్నారు

# పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ

## కనబరిచిన సిసిసి నస్పూర్ కు చెందిన విద్యార్థులు




**నస్పూర్ (మంచిర్యాల), నేటిధాత్రి:**
విద్యార్థి దశలో అతి ముఖ్యమైన ఘట్టమైనటు వంటి ఎస్ఎస్ సి బోర్డ్ పరీక్షలు రాసిన విద్యార్థులందరూ ఎదురుచూస్తున్న సమయ ం రానే వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా మంగళ వారం రోజున వెలువడిన పదవ తరగతి ఫలితాలలో సిసిసి నస్పూర్ లోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.పట్టణ పరిధిలోని రేడియంట్ హై స్కూల్ విద్యార్థులు జక్కుల అక్షయ గౌడ్, గుమ్మడి మాధురి, ముత్యాల అక్షిత రెడ్డి, 10/10 జిపిఏ సాధించి మొదటి స్థానంలో నిలిచారు వారిని పాఠశాల కరస్పాండెంట్ చెన్నూరి అఖిల, ప్రిన్సిపాల్ రజని,రెయిన్ బో ప్లే స్కూల్ కరస్పాండెంట్ అమన్ ప్రసాద్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాము,అమీన్, రవీందర్,సరస్వతి,జగన్, పిటి టీచర్ శ్యామ్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పేరు తెచ్చిన నందిని

➤ పదవ తరగతి పరీక్షల్లో 10 మార్కులు సాధించిన నందిని



**కొల్చారం, (మెదక్) నేటిధాత్రి:**
కొల్చారం మండలం రంగంపేట గ్రామం లో పేద కుటుంబానికి చెందిన దుర్గయ్య,వసంత దంపతులకు జన్మించిన ఎరుకల.నందిని స్థానిక రంగంపేట పాఠశాలలో పదవతరగతి చదివి నేటి పదవతరగతి ఫలితాల్లో 10 సాధించి ంది.ఎంతో కష్టపడి చదివి మంచి ఫలితాన్ని సాధించిన నందినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.ఉపేందర్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలుపారు. అలాగే ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ విజయం పట్ల నందిని తల్లిదండ్రులు కూడా హర్షం వ్యక్తం చేశారు.

# గుల్లకోట లో వేసవి కాల ఉచిత క్రీడా శిక్షణ శిబిరం

**ఎండపల్లి, నేటిధాత్రి:**
ఎండపల్లి మండలం గుల్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, జగిత్యాల జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో హ్యాండ్ బాల్, బేస్ బాల్ వేసవి క్రీడా శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని పి,ఈ,టి మహేష్, సీనియర్ క్రీడాకారుడు సాయికుమార్ తెలిపారు. ఈ క్రీడా శిక్షణ శిబిరం బుధవారం నుండి మే నెల ఆఖరు వరకు మొత్తం నెల రోజులు, ప్రతిరోజు ఉదయం 6:00 నుండి 9:00 గంటల వరకు సాయంత్రం 5:00 నుండి 7:00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బీఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలో చేరిక



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:**
తంగళ్ళపల్లి మండల కేంద్రం నుండి బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరడం జరిగింది ఈ సందర్భంగా నులుగొండ శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి జాతీయ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితునై ఈరోజు బి ఆర్ఎస్ పార్టీ నుండి బిజెపి పార్టీలో చేయడం జరిగిందని మాతోపాటు జిందం సంతోష్ బిజెపి పార్టీలో చేరడం జరిగిందని బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కరీంనగర్ ఎంపీ కండువా కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తూ బండి సంజయ్ గెలుపు కోసం మేమందరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జైపూర్ ఎస్టీపిపి వద్ద హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



**జైపూర్, నేటి ధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో గల సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టు ఎస్టిపిపి వద్ద బుధవారం రోజున హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్టిపిపి కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకుడు విక్రమ్ కార్మికుల త్యాగానికి చిహ్నమైన ఎర్రజెండాను ఆవిష్కరించారు.ముఖ్య అతిథులుగా హెచ్ఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తిమ్మాపురం సారయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ వెట్టి చాకిరి, బానిసత్వం,శ్రమదోపిడిలకు వ్యతిరేకంగా మరియు 18 గంటలు పనిచేసే విధానాన్ని వ్యతిరేకిస్తూ 1886 మే 1వ తేదీన లక్షలాదిమంది కార్మిక సోదరులు చరిత్రలో నిలిచిపోయే విధంగా పోరాడి రక్త దర్పణం చేయడం వల్ల వారి రక్తంలో నుండే ఎర్రజెండా ఆవిర్భవించిందని, చికాగో అమరవీరుల నెత్తుటి త్యాగాల వల్ల ప్రపంచ దేశాలన్నీ ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయుటకు చట్టం జరిగిందని తెలిపారు.కానీ నేటి పాలకులు ప్రైవేటికరణ, కాంట్రాక్టు విధానాన్ని వేగవంతం చేసి ఆనాటి లాగే వెట్టిచాకిరి, శ్రమదోపిడి,బానిసత్వం లోనికి కార్మికులందరినీ నెట్టివేసి కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు సేవకులుగా పనిచేస్తూ 1886 విధానాన్ని అమలు చేయుటకు కుట్రలు చేస్తున్నారని అన్నారు.సింగరేణి యాజమాన్యం మరియు పవర్మేక్ లాంటి ప్రైవేటు సంస్థలు కలిసి కార్మికులతో వెట్టి చాకిరి చేపిస్తూ వారి శ్రమను దోపిడి చేసి బానిసత్వం లోకి వెళ్లే విధానాలని అమలు చేస్తున్నాయని,ఎస్టిపిపి కోసం జైపూర్ మండలంలోని గంగిపల్లి, ఎల్కంటి అనేక గ్రామాల రైతులు తమ జీవనాధారమైన వ్యవసాయ భూములను త్యాగం చేస్తే నిర్వాసితులకు పవర్ ప్లాంట్ లో శాశ్వత ఉద్యోగాలు, మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం ఇవ్వాల్సి ఉండగా నేటికీ వాటిని పాలకులు అమలు చేయలేదని, ఎస్టిపిపి లో పెద్ద స్థాయి అధికారులు ఎంతటి కుంభకోణాలకు పాల్పడ్డ వారిపై ఎలాంటి చర్యలు ఉండవు కానీ కార్మికులు మాత్రం తమకు జరిగిన అన్యాయాలను హక్కులపై ప్రశ్నిస్తే మాత్రం వారిని పనిలో నుండి తీసివేయడం మహిళలు అని కూడా చూడకుండా మహిళలపై పోస్టర్ వేసి వారిని అవమానించడం కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం జరుగుతుందని వీటన్నిటిపై హెచ్ ఎం ఎస్ ఆధ్వర్యంలో తీవ్ర పోరాటాలు తప్పవని హెచ్చరిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టిపిపి కాంట్రాక్ట్ కార్మిక సంఘం జనరల్ సెక్రటరీ విక్రమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్ రెడ్డి, ఆర్గనైజర్ సాయి కృష్ణ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఎలుక రమేష్, ట్రెజర్ సత్యనారాయణ చారి, సెక్రటరీ రామగిరి మల్లేష్, మామిడాల రమేష్, రెక్కుల రాజేందర్ రెడ్డి, కోటయ్య మరియు హెచ్ఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా నాయకులు అనిల్ రెడ్డి, దుర్గం లక్ష్మణ్, రేగుంట సందీప్, తుల అనిల్, మహిళ నాయకులు సోదారి మల్లిక మరియు కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు



**ఎండపల్లి, నేటిధాత్రి:** ఎండపల్లి మండల కేంద్రంలో మండల భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు మంతెన నరసయ్య జెండా ఆవిష్కరణ చేసి అనంతరం వారు మాట్లాడుతూ, ప్రభుత్వాలు కార్మికుల హక్కులు కాపాడాలని, కార్మికులు చేసిన సేవలను యాజమాన్యాలు గుర్తించి, కార్మికులకు తగిన గౌరవం ఇవ్వాలని, శ్రమ చెద్దాం , శ్రమను గుర్తిద్దాం, శ్రమను గౌరవిద్దాం అని తెలిపారు, ఈ కార్యక్రమంలో దీకొండ రాజేశం దొనకొండ శంకర్ మంతెన స్వామి కనుకుట్ల లచ్చయ్య కనుకుట్ల రాజేశం బీ కొండ మల్లేష్ మంతెన తిరుపతి కనుకుంట్ల నరసయ్య మంతెన రాజు శివ రాజయ్య కనుకుంట్ల చిన్న లచ్చయ్య మంతెన మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## మధుమేహులకు అనువైన సమ్మర్ డ్రింక్స్ ఇవే..!

మార్చిలోనే భానుడి ప్రతాపంతో ఎండ తాకిడి మొదలైంది. మధ్యాహ్న సమయంలో బయటకు రావాలంటే ప్రజలు భయపడే పరిస్థితి. వేసవి తాపం తీర్చుకునేందుకు జనం పండ్ల రసాలు వంటివి తీసుకోవడం సహజం. అయితే మధుమేహులు తమ షుగర్ లెవెల్స్ పెంచని సమ్మర్ డ్రింక్స్‌ను ఎంచుకోవడం మేలు. ఎలాంటి పరిస్థితులలోనూ పండ్ల నుంచి తీసిన రసాన్ని మధుమేహులు తీసుకోరాదని బెంగళూర్‌కు చెందిన డైటీషియన్ నిధి నిగం హెచ్చరిస్తున్నారు. ఫ్రూట్ జ్యూస్‌లో పండులో ఉన్నంత ఫైబర్ ఉండదని దీంతో వెనువెంటనే షుగర్ లెవెల్స్ పెరిగే ప్రమాదం ఉందని అన్నారు. అయితే ప్రత్యామ్నాయ సమ్మర్ పానీయాలతో మధుమేహులు తమ దాహార్తి తీర్చుకోవచ్చని సూచిస్తున్నారు.
డయాబెటిక్‌తో బాధపడేవారు వారి షుగర్ లెవెల్స్ పెరగకుండానే హైడ్రేట్‌గా ఉండేందుకు ఇంటి నుంచే కొన్ని సహజసిద్ధమైన, ఆరోగ్యకర కూలింగ్ డ్రింక్స్ తయారుచేసుకోవచ్చని డైటీషియన్ కవితా దేవ్‌గన్ చెబుతున్నారు. భోజనానికి ముందు ఈ సమ్మర్ డ్రింక్స్



తీసుకోవాలని న్యూట్రిషనిస్టులు సూచిస్తున్నారు. ఇక మధుమేహులకు అనువైన సమ్మర్ డ్రింక్స్‌ను పరిశీలిస్తే..

**సబ్జా సీడ్స్‌తో కొబ్బరి నీరు,చియా సీడ్ డ్రింక్,కోకుమ్ షర్బత్,మజ్జిగ, క్రాన్‌బెర్రీ జ్యూస్,వెజిటబుల్స్ జ్యూస్**

## స్ట్రాబెర్రీస్, ద్రాక్ష తినేముందు ఇలా చేయండి..!

స్ట్రాబెర్రీస్, ద్రాక్ష సీజన్ ప్రారంభం కావడంతో వీటిని చాలా మంది ఆస్వాదిస్తుంటారు. అయితే వీటిని తినే ముందు కొన్ని జాగ్రత్తలు పాటించాలని వీటిని సరైన రీతిలో శుభ్రం చేయకుండా తీసుకుంటే గొంతు నొప్పి సహా పలు ఇన్ఫెక్షన్లు వెంటాడతాయని ఆరోగ్య సంరక్షకులు చందర్ అస్రానీ చెబుతున్నారు.
ఈ పండ్లపై మిగిలిఉండే ఎరువులు, రసాయనాలను తొలగించేందుకు ఉప్పు నీటిలో 20 నిమిషాల పాటు నానబెట్టి ఆపై డ్రై క్లాత్‌తో తుడిచిన తర్వాతే వాటిని తీసుకోవాలని సూచిస్తున్నారు. వీటిని నిర్లక్ష్యం చేస్తే అస్వస్థతకు లోనయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.



## సమతుల ఆహారమే.. మన ఆరోగ్యానికి హామీ

మన ఆరోగ్యానికి సమతుల ఆహారమే హామీ ఇస్తుంది. రోజువారీ భోజనంలో అన్నంతోపాటు ఐదు రకాల రంగురంగుల కూరగాయలను సమపాళ్లలో తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఇలా చేస్తే తినే పళ్లాన్నే కాకుండా మన జీవితాన్నీ రంగులమయం చేసుకోవచ్చు, ఆరోగ్యంగా బతికేయొచ్చు.



**క్యారట్లు**
128 గ్రాములు తీసుకోవాలి. వీటిలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. రోజువారీగా అవసరమైన ఎ విటమిన్‌లో 119 శాతం దీన్నుంచి లభిస్తుంది. క్యాన్సర్ నివారణకు వీటిలో ఉండే బీటా కెరోటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ దోహదపడుతుంది.



**పాలకూర**
30 గ్రాములు తీసుకోవాలి. రోజువారీ విటమిన్ ఎ అవసరంలో 16 శాతం లభిస్తుంది. అలానే విటమిన్ కె 120 శాతం అందుతుంది. క్యాన్సర్ ముప్పును పాలకూర తగ్గిస్తుంది.



**బ్రకోలిజి**
91 గ్రాముల బ్రకోలి నుంచి రోజువారీ విటమిన్ కె 77 శాతం లభిస్తుంది. విటమిన్ సి 90 శాతం అందుతుంది. అదనంగా ఫోలేట్, మాంగనీస్, పొటాషియం కూడా లభిస్తాయి. ఇది కూడా క్యాన్సర్ ముప్పును తగ్గిస్తుంది. గుండెజబ్బులకు సంబంధించిన ఇన్‌ఫ్లమేటరీ కారకాలను నియంత్రిస్తుంది.



**పచ్చి బటానీలు**
160 గ్రాముల బటానీల్లో 9 గ్రాముల ఫైబర్, 9 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. ఎ, సి, కె విటమిన్లు, రిబోఫ్లెవిన్, థయామిన్, నియాసిన్ లాంటి బి కాంప్లెక్స్ విటమిన్లు, ఫోలేట్ సమృద్ధిగా ఉంటాయి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి, ట్యూమర్ల ముప్పు తగ్గడానికి పచ్చి బటానీలు దోహదపడతాయి.

## వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు

మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రైన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.
అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..



**వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు**
**బరువు నియంత్రణ**
**బీపీ నియంత్రణ**
**అదుపులో మధుమేహం**
**కొలెస్ట్రాల్ బ్యాలెన్స్**
**రక్త సరఫరా మెరుగుదల**
**వాపు ప్రక్రియకు చెక్**
**ఒత్తిడి మటుమాయం**
**నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల**

## ఈ డీటాక్స్ డ్రింక్స్‌తో అందం, ఆరోగ్యం సొంతం

ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలని కోరుకోని వారంటూ ఉండరు. ఈ క్రమంలో డీటాక్స్ డ్రింక్స్‌కు విపరీతమైన ఆదరణ పెరుగుతోంది. ఆధునిక జీవనశైలిలో ఒత్తిడితో చిత్తయ్యే రోజుల్లో శరీరంలో పేరుకుపోయే వ్యర్థాలను బయటకు పంపే ప్రక్రియ డీటాక్స్ డ్రింక్స్‌తో సాధ్యం కావడంతో వీటిని తీసుకునేందుకు పలువురు ఆసక్తి చేపుతున్నారు.
డీటాక్సిఫికేషన్ ప్రక్రియలో శరీరానికి సహకరించేందుకు మనం తీసుకునే ఆహారంలో మార్పులు తప్పనిసరని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. డీటాక్సిఫికేషన్ ప్రక్రియలో శరీరంలోని కీలక అవయవాలు శుభ్రం అవుతాయి. వందల ఏండ్లుగా డీటాక్సింగ్‌ను ఎందరో అనుసరిస్తున్నారని, ఇది ప్రాచీన థెరపీ అని మ్యాగీ పనెల్ తన బుక్ ది డిటాక్స్ కుక్‌బుక్ అండ్ హెల్త్ ప్లాన్‌లో రాసుకొచ్చారు.
డీటాక్స్ జీర్ణ వ్యవస్థను శుభ్రం చేయడంతో పాటు శరీరం నుంచి వ్యర్థ పదార్థాలను విసర్జించడంలో సహకరిస్తుంది. ఈ క్రమంలో డీటాక్స్ డ్రింక్స్ ఆదరణ పొందుతున్నాయి. శరీరం నుంచి వ్యర్థాలను తొలగించకుంటే అది కడుపుబ్బరం, గ్యాస్, తలనొప్పి, మలబద్ధకం, చర్మ సమస్యల వంటి పలు ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. రోజూ డీటాక్స్ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా బరువు తగ్గడం, జీవ క్రియల వేగం పెరగడం, జీర్ణశక్తి మెరుగవడం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. ఇక ప్రతిరోజూ మనం ఎలాంటి డీటాక్స్ డ్రింక్స్ తీసుకోవచ్చంటే..



**దానిమ్మ జ్యూస్,నిమ్మ, మింట్‌తో కొబ్బరి నీళ్లు,డీటాక్స్ పసుపు టీ,తేనె, నిమ్మ, అల్లం టీ ,ఆరెంజ్, క్యారెట్, అల్లం డీటాక్స్ డ్రింక్**
**లెమన్, మింట్ డ్రింక్,కీరా, మింట్ డ్రింక్,పింక్ సాల్ట్, అల్లం డీటాక్స్ వాటర్,జీరా వాటర్**

## ఫోలేట్.. తీసుకుంటున్నారా?

ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్థాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.
కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, పొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్)



మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్థాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.

## ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్థితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.
ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.
ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాకెరెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్స్ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**








# మెదక్ మొనగాడు వెంకట్రామ్ రెడ్డే!

## అటు కేసీఆర్ ,ఇటు హరీష్ ఇద్దరి ఆశీస్సులు

- ఆది నుంచి మెదక్ బిఆర్ఎస్‌కు కంచుకోట.
- కాంగ్రెస్ హయాంలో మెతుకుకు దిక్కులేని సీమ.
- పదేళ్ల బిఆర్ఎస్ కాలంలో మెదక్ అన్నపూర్ణ.
- కాంగ్రెస్ వచ్చింది...కరువొచ్చింది.
- మెదక్ మెతుకుకోసం మళ్ళీ తల్లడిల్లుతోంది.
- నిన్నటి దాక మంజీర పరవళ్లు తొక్కింది.
- కాంగ్రెస్ రాగానే ఎండిపోతోంది.
- బిఆర్ఎస్ హయాంలో మెదక్ అంతా సస్యశ్యామలం.
- కాంగ్రెస్ రాగానే ఎడారి మయం.
- ఆనాడు ఇందిరా గాంధీ గెలిచినా చేసిందేమీ లేదు.
- ఇప్పుడు కాంగ్రెస్ ఒరగబెట్టేదేమీ లేదు.
- వనరులను వినియోగించడం కాంగ్రెస్‌కు చేతకాదు.
- బీఆర్ఎస్ గెలిస్తే అభివృద్ధికి తిరుగుండదు.
- మెదక్ మేలు కోరేది బిఆర్ఎస్సే.
- మెదక్ గడ్డ ఎప్పుడైనా బిఆర్ఎస్‌దే
- కాంగ్రెస్ కాలంలో మెతుకు కోసం ఎడ్చిన సీమ!
- కేసిఆర్ చలువతో మెదక్ పచ్చని పొలాల కోనసీమ!!

హైదరాబాద్,నేటిధాత్రి:

ఎన్నికల దగ్గర పడుతున్న కొద్ది బిఆర్ఎస్ జోరు మరింత పెరుగుతోంది. ముఖ్యంగా మెదక్ జిల్లాలో ఆది నుంచి కారు జోరే వుంది. పార్లమెంటు ఎన్నికల్లో ఈసారి కూడా కారుదే హవా కనిపిస్తోంది. ఓ వైపు ముఖ్యమంత్రి కేసిఆర్ ఉమ్మడి సొంత జిల్లా. 2014లో ఆయన కూడా మెదక్ నుంచి పోటీ చేసి నాలుగు లక్షల పై చిలుకు రికార్డు మెజార్టీని సాధించారు. ఆ తర్వాత ప్రభాకర్‌రెడ్డి రెండు సార్లు గెలిచారు. ఈసారి బరిలో మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్రామ్ రెడ్డి బిఆర్ఎస్ తరుపున బరిలో వున్నారు. వెంకట్రామ్‌రెడ్డికి మెదక్ జిల్లాతో ఎంతో అనుబంధం వుంది. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన గ్రూప్ ఆఫీసర్ గా మెదక్ జిల్లాకు వివిధ హెూదాలలో సేవలందించారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఆయన సిద్దిపేట,సిరిసిల్ల జిల్లాలకు కలెక్టర్‌గా సేవలందించారు. ఆయన కలెక్టర్‌గా వున్న సమయంలో సిద్దిపేట జిల్లాలో ఎంతో ప్రతిష్టాత్మకమైన మల్లన్న సాగర్, రంగనాయక సాగర్‌ల నిర్మాణంలో జరిగింది. వాటి పూర్తికి వెంకట్రామిరెడ్డి కృషి ఎంతో వుందని చెప్పాలి. అధికారిగా ఎంతో మంచి పేరు ఆయనకు వుంది. ప్రభుత్వాలు చేపట్టే పనులు ఎంత సమర్ధవంతంగా పూర్తి చేసే చురుకైన అధికారులల్లో ఒకరుగా గుర్తింపు వుంది. ఆయన ఎక్కడ పనిచేసినా అక్కడ అనేక అవార్డులు, రివార్డులు అందుకుంటుండేవారు. సామాజిక సేవ అంటే ఆయనకు ఎంతో ఇష్టం. అందుకే ఆయన ఉన్నతోద్యోగిగా ఎప్పుడూ పేదల గురించి ఎక్కువగా ఆలోచించేవారు. వారికి మేలు చేసేందుకు కృషి చేసేవారు. అంతటి మంచి పేరున్న వెంకట్రామిరెడ్డి ఇప్పుడు బిఆర్ఎస్ అభ్యర్ధిగా మెదక్ నుంచిపోటీ చేస్తున్నారు. ఒక సమర్ధవంతమైన అధికారిగా వున్న వెంకట్రామిరెడ్డి కలెక్టర్‌గా సిద్దిపేట జిల్లాకు ఎనలేని సేవలు చేశాడు. ఆ గుర్తింపుతోనే కేసిఆర్ వెంకట్రామి రెడ్డి చేత రాజీనామ చేయించి, ఎమ్మెల్సీని చేశాడు. గత శాసన సభ ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ గెలిచి వుంటే, వెంకట్రామ్ రెడ్డి మంత్రి అయ్యేవారు. ఎందుకంటే అధికారిగా ఆయనకు వున్న అనుభవం, విసృతమైన సేవల మూలంగా ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు కేసిఆర్ తప్పకుండా వెంకట్రామ్‌రెడ్డిని మంత్రిని చేసేవారు. ఇది గత శాసన సభ ఎన్నికల ముందు పెద్ద ఎత్తున జరిగినచర్చ. అంతటి విశిష్ట వ్యక్తిత్వం వున్న వెంకట్రామ్ రెడ్డిని ఇప్పుడు కేసిఆర్ పార్లమెంటు ఎన్నికల బరిలో మెదక్ నుంచి నిలిపారు.

### మెదక్ జిల్లాలో ఆది నుంచి బిఆర్ఎస్‌కు వున్నంత పట్టు ఏ పార్టీకి లేదు.

బిఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత మెదక్ ఎంపిసీటును ఎక్కువ సార్లు గెల్చుకున్న పార్టీ బిఆర్ఎస్. తెలంగాణవచ్చిన తర్వాత మూడుసార్లు కూడా బిఆర్ఎస్సే గెల్చుకున్నది. తెలంగాణ వచ్చిన తర్వాత కేసిఆర్ బంపర్ మెజార్టీతో గెలిచారు. తర్వాత కూడా బిఆర్ఎస్ గెలుస్తూనే వచ్చింది. మెదక్ పార్లమెంటులో బిఆర్ఎస్‌కు తప్ప మరో పార్టీకి చోటు లేదు. ఎదుకంటే తెలంగాణ ఉద్యమ కారుడు, తెలంగాణ సాధకుడు, తెలంగాణ ప్రగతి ప్రధాత కేసిఆర్. ఆయన తెలంగాణ ఉద్యమం ఉమ్మడి మెదక్ జిల్లా నుంచే మొదలు పెట్టారు. ఉమ్మడి మెదక్ జిల్లాను బిఆర్ఎస్‌కు కంచుకోటను చేశారు. గత శాసన సభ ఎన్నికల్లో కూడా మెజార్టీ సీట్లు బిఆర్ఎస్సే గెల్చుకున్నది. అందువల్ల మెదక్‌లో బిఆర్ఎస్ అభ్యర్ధి వెంకట్రామ్‌రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకే అంటున్నారు. అయితే మెదక్‌లో బిఆర్ఎస్‌ను ఎదుర్కొవడం ఏ పార్టీ వల్ల కాదు. అందువల్ల బిఆర్ఎస్‌ను మానసికంగా దెబ్బతీసే ఎత్తుగడంలో, వెంకట్రామ్‌రెడ్డి కొంత మంది ఉద్యోగులను కలవడం రాజకీయం చేశారు. ఆ కలయికపై ఎన్నికల సంఘానికి పిర్యాదు చేయడం వంటి, కుట్రలు చేశారు. ఎలాంటి విచారణ లేకుండానే, నిబంధనలు సరి చూసుకోకుండానే ఎన్నికల సంఘం కొంత మంది ఉద్యోగులను అప్పటికప్పుడు సస్పెండ్ చేయడం వంటి చర్యలు చకచకా జరిగిపోయాయి. ఆ సమయంలో ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయం తప్పని, చెప్పిన ఏకైక పత్రిక నేటిధాత్రి. ఉద్యోగులు ఓటర్లు కాదా...వారు సమావేశమయ్యే హక్కు లేదా? అంటూ నేటిధాత్రి కథనాలు రాసింది. నేటిధాత్రి వార్తను చూసిన ఉద్యోగులు కోర్టును ఆశ్రయించారు. న్యాయం వారి పక్షాన వుంది. ఉద్యోగులకు శభవార్త అందింది. వారికి న్యాయం జరిగింది. దాంతో ఉద్యోగ వర్గాలు బిజేపికి, కాంగ్రెస్‌కు వ్యతిరేకమయ్యారు. ఆ వార్గలు బిఆర్ఎస్‌కు మరింత దగ్గరయ్యారు.

### ఇక అటు మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్, ఇటు మాజీ మంత్రి హరీష్‌రావులకు మెదక్ జిల్లా మీద పూర్తి పట్టువుంది.

తెలంగాణ ఉద్యమానికి ముందు కేసిఆర్ మంత్రిగా వున్నప్పుడు మెదక్ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ది చేసేందుకు విశేష కృషి చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత అటు ముఖ్యమంత్రి కేసిఆర్, ఇటు జిల్లా మంత్రిగా హరీష్‌రావులు ప్రత్యేక దృష్టి పెట్టడంతో మెదక్ జిల్లా రూపు రేఖలే మారిపోయాయి. ఒకప్పుడు మెతకు కోసం అల్లాడిన మెదక్ జిల్లా అన్నపూర్ణగా మారుతుందని ఎవరూ ఊహించలేదు. కనీసం కల కూడా కనలేదు. కాని మెదక్ జిల్లాను అన్ని రంగాలలో ముందు వరసలో నిలబెట్టిన ఘనత కేసిఆర్‌కు, హరీష్‌రావులకే దక్కుతుంది. అయితే కలెక్టర్‌గా ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్దిలో వెంకట్రామ్ రెడ్డి పాత్ర కూడా వుండడం విశేషం. దాంతో వెంకట్రామ్ రెడ్డి ఎక్కడికెళ్లినా ప్రజలు విశేషంగా ఆదరిస్తున్నారు. మెదక్ జిల్లా నుంచి మెజార్టీ ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలే వుండడం గమనార్హం. అందులో సిద్దిపేట, గజ్వేల్, సంగారెడ్డి నియోజవర్గాలు మెదక్ పార్లమెంటు పరిధిలోనే వున్నాయి. ఈ మూడు నియోజకవర్గాలు బిఆర్ఎస్‌కు కంచుకోటలు. అందువల్ల వెంకట్రామ్‌రెడ్డి ఈ పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే కాదు..బంపర్ మెజార్టీ సొంతం చేసుకోబోతున్నారన్నవార్తలు వినిపిస్తున్నాయి. గత శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను నమ్మినందుకు ప్రజలకు మూడు నెలల్లోనే అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రజలే స్వయంగా ఆ విషయాలు మీడియాకు వివరిస్తున్నారు. బిఆర్ఎస్ అధికారులో వున్న కాలంలో, ముఖ్యమంత్రి కేసిఆర్ రెప్పపాటు కూడా కరంటు పోకుండా నిరంతరం విద్యుత్ ప్రసారం చేయడంలో విజయం సాదించారు. దేశంలోనే కాదు, ప్రపంచంలో కూడా తెలంగాణలో ప్రసరించేంత నాణ్యమైన,నిరంతర కరంటు ఎక్కడా సరఫరా వుండదని అంతర్జాతీయ పత్రికలు కూడా శ్లాఘించాయి. కాని కాంగ్రెస్ ఫ్రభుత్వం తెలంగాణలో అదికారంలోకి వచ్చిన మరునాటి నుంచే కరంటు కోతలు మొదలయ్యాయి. సక్రమంగా కరంటు సరఫరా లేకపోవడం మూలంగా పంటలు కూడా ఎండిపోయినట్లు రైతులు ఆరోపించిన సందర్భాలున్నాయి.

### ఒకనాడు మెతకు కూడా లేక అల్లాడిన మెదక్ జిల్లా నుంచి ఎంతో మంది పార్లమెంటుకు ఎన్నికయ్యారు.

దేశ ప్రధానిగా పనిచేసిన ఇందిరాగాంధీ అమెధీలో ఓడిపోవడం వల్ల పోయిన పరువును కాపాడిని జిల్లా మెదక్. అప్పటి ఎంపి. బాగారెడ్డి తన సీటును త్యాగం చేసి, ఇందిరాగాంధీతో మెదక్ నుంచి పోటీ చేయించి గెలిపించారు. అయినా ఆమె మెదక్‌ను బాగు చేయలేదు. అలా కాంగ్రెస్ పార్టీ ఏనాడు మెదక్ జిల్లా ప్రగతిని కాంక్షించలేదు. తెలంగాణకు అడుగడుగునా అన్యాయం చేసిన కాంగ్రెస్‌కు తెలంగాణలో చోటు లేకుండా చేసి, తెలంగాణ రాష్ట్రం సాధించి, అభివృద్ధి చేసిన నాయకుడు కేసిఆర్. దాంతో మెదక్ బిఆర్ఎస్‌కు పెట్టని గోడలా తయారైంది. హరీష్‌రావుకు పూర్తి బాధ్యతలు చేపట్టి, మెదక్‌నుంచి మరోసారి కారును గెలిపించేందుకు విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు. వెంకట్రామ్‌రెడ్డికి తోడుగా విసృత ప్రచారం చేస్తున్నాడు. ప్రజలు కూడా వెంకట్రామ్‌రెడ్డిని అంతే విధంగా సాదర స్వాగతం పలుకుతున్నారు. ఆయనకు అభయమిస్తున్నారు. ఖచ్చితంగా గెలిపిస్తామని మాటిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే సాగు నీరివ్వక పదేళ్ల ఇబ్బంది లేని సాగును చిద్రం చేసింది కాంగ్రెస్. రైతును గోస పుచ్చుకున్నది కాంగ్రెస్. అందుకే మెదక్ ప్రజలు మరోసారి కారును పార్లమెంటుకు పంపించేందుకు సిద్దపడుతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే మిగతా రెండు పార్టీలు చేతులెత్తేశాయనే అంటున్నారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999